AKANDA BHOOMI RNI : APTEL/2022/84042




# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 127 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 17-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి

## ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ



- గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం
- తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం
- ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు
- దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి



## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన కేంద్ర అధికారులు

- డయాఫ్రంవాల్, బట్రెస్ డ్యాంల నిర్మాణాలను పరిశీలించిన కేంద్ర జల సంఘం బృందం
- కేంద్ర జలసంఘం బృందానికి సంబంధిత వివరాలు తెలియజేసిన ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు
- గోదావరి వరద వచ్చినా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులకు ప్రతిబంధకం ఎదురుకాకుండా చర్యలు తీసుకున్నామన్న ఇంజనీరింగ్ అధికారులు

# సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు.. అధికారులు అలర్ట్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల పర్యటనలకు తరుచుగా వినియోగించే హెలికాప్టర్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తాయి.

కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఏపీలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.

అయితే ఆయన పర్యటనకు అదే హెలీకాప్టర్‌ని అధికారులు కేటాయించారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల పర్యటనలకు తరుచుగా వినియోగించే హెలికాప్టర్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఏపీలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అయితే ఆయన పర్యటనకు అదే హెలీకాప్టర్‌ని అధికారులు కేటాయించారు. ఈ హెలీకాప్టర్‌లో తిరుపతి నుంచి కృష్ణపట్నం పోర్టుకు కేంద్రమంత్రి వెళ్లేందుకు అధికారులు షెడ్యూల్ ఖరారు చేశారు. పీయూష్ గోయల్ హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక లోపం రావడంతో కృష్ణపట్నం పర్యటనను రద్దు చేసుకున్నారు. వీఐపీలు ప్రయాణించే హెలికాప్టర్‌లో తరుచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంపై అధికారులు అలర్ట్ అయ్యారు. హెలికాప్టర్‌లో టెక్నికల్, సెక్యూరిటీ ప్రాబ్లమ్స్‌పై నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌ని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. ఈ హెలికాప్టర్‌ని వినియోగించవచ్చా.. లేదా? అనే అంశంపై నివేదిక ఇవ్వాలని డీజీపీ కోరారు. కాగా, విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు ఇవాళ(సోమవారం) పర్యటించారు. బీచ్ రోడ్‌లో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లని పరిశీలించారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్, ఐపీఎస్ అధికారులు ఆయా వివరాలను సీఎంకు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించేది లేదు



అవినీతి రుజువైతే చర్యలు తప్పవన్న సీఎం చంద్రబాబు

## ఆరోపణలు వస్తే తక్షణ విచారణ

10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని ఆదేశం

ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి: ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని, జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి, వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై నిన్న ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్లు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని సీఎం అన్నారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల మిగతా.. 2లో



## తల్లికి వందనంతో చంద్రబాబు సరికొత్త చరిత్ర: నాదెండ్ల బ్రహ్మం

పేదలు సంతోషంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదన్న టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ




జగన్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపణ

ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 'తల్లికి వందనం' జమ చేసిన ఘనత చంద్రబాబుదేనని ప్రశంస

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు, ఆయన కాలకేయ ముఠాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం, పేదవాడు సంతోషంగా ఉండటం నచ్చదని, అందుకే తల్లికి వందనం పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో మిగతా.. 2లో

## ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

సరికొత్త బాలిస్టిక్ మిస్సైల్ సిద్ధమైంది




అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలది సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది




## మంత్రి పొంగులేటి

- సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తాం
- తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయి
- కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం 31 మంది మృతదేహాల గుర్తింపు పూర్తి..

- 12 కుటుంబాలకు అప్పగింత
- డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించిన అధికారులు
- ఇప్పటివరకు 12 మృతదేహాలు వారి కుటుంబ సభ్యులకు అప్పగింత
- ఇంకా అందని గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ డీఎన్ఏ నివేదిక
- ప్రమాదంలో గాయపడిన 13 మందికి ఆసుపత్రిలో కొనసాగుతున్న చికిత్స
- మృతదేహాల గుర్తింపు ప్రక్రియలో ఫోరెన్సిక్ బృందాల నిరంతర కృషి



అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించిన వారిలో 31 మందిని డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించినట్లు సివిల్ ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. వీరిలో 12 మంది మృతదేహాలను ఇప్పటికే వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, వీరిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మిగతా.. 2లో




## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడుల్లో అమెరికా ప్రమేయం లేదు

ఇరాన్ ఏ రూపంలో దాడి చేసినా తాము పూర్తి శక్తితో వాటిని తిప్పి కొడతాం




## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం.. టార్గెట్ యూత్

- యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభం
- యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుంది
- రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుంది

జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది..

## రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

'తల్లికి వందనం' సూపర్ సక్సెస్ అయిందని మంత్రి లోకేశ్ వ్యాఖ్య

తల్లుల ఆనందం చూసి జగన్‌కు కడుపుమంట పెరిగిందంటూ ఎద్దేవా

జగన్ తన పత్రికలో ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

కొందరు లబ్ధిదారులకు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే నిధుల విడుదలని స్పష్టం




అమరావతి: 'తల్లికి వందనం' పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు తీరుపై జగన్ రెడ్డి తన పత్రిక ద్వారా మరోసారి అసత్య ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. మిగతా.. 2లో

## సీఎం రేవంత్ రెడ్డితో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి భేటీ



హైదరాబాద్: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ శాఖ మంత్రి జయంత్ చౌదరి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో స్కిల్ డెలప్మెంట్ కు సంబంధించి తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి అభినందించారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్ కు కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. రేపు కౌశల్ మందన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చారు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి.




## పుణెలో ఘోర ప్రమాదం

నదిలో కూలిన వంతెన.. అనేక మంది గల్లంతు!

ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం

# కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రతిస్పందిస్తాం: ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్: ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడుల్లో అమెరికా ప్రమేయం లేదని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. అయినా లెక్కచేయకుండా అమెరికాపై దాడికి తెగబడితే ..తమ సాయుధ దళాలు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని స్థాయిలో.. టెహ్రాన్‌పై విరుచుకుపడతాయని హెచ్చరించారు. ఇరాన్ ఏ రూపంలో దాడి చేసినా తాము పూర్తి శక్తితో వాటిని తిప్పి కొడతామన్నారు. టెహ్రాన్-టెల్ అవీవ్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడం తనకు చాలా ఈజీ అని ట్రంప్ పేర్కొన్నారు. తాను తలుచుకుంటే ఈ సంఘర్షణను వెంటనే ముగించగలనని తెలిపారు.

ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ పూర్తిగా నాశనం అవ్వకముందే తమతో అణు ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ ఇప్పటికే టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఈ మారణ హోమం ఇలాగే కొనసాగితే ఇరాన్‌లో ఏమీ మిగలదన్నారు. ఒకప్పుడు ఇరానియన్ సామ్రాజ్యంగా పేరొందిన దేశాన్ని కాపాడుకోవాలంటే అక్కడి పాలకులు ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అగ్రరాజ్యంతో చర్చలు అర్థరహితమని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టంచేశారు. ఒకవైపు తమపై దాడులకు మద్దతునిస్తూ.. మరోవైపు అణు ఒప్పందంపై చర్చలకు ఆహ్వానించడం సరికాదని అన్నారు. తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే ఆయా దేశాలకు చెందిన స్థావరాలపై దాడులు చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. కొద్ది రోజులుగా ఇరాన్, అమెరికా మధ్య అణుఒప్పందం కోసం ఒమన్ మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఇరుదేశాల మధ్య 5 భేటీలు జరిగినప్పటికీ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఒమన్‌లో ఆదివారం జరగాల్సిన ఆరో విడత చర్చలను రద్దు చేసుకున్నారు.

# నేడు ఏసీబీ విచారణకు కేటీఆర్



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ రేసు కారు కేసులో ఆయనను జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటలకు విచారణకు హాజరుకావాలని కోరారు. ఇదే కేసులో ఇది కేటీఆర్‌కు రెండోసారి నోటీసులు కావడం గమనార్హం. ఇప్పటికే మే 26వ తేదీన హాజరుకావాలని నోటీసులు ఇచ్చినప్పటికీ, కేటీఆర్ అప్పటికే విదేశీ పర్యటనలో ఉండటంతో విచారణకు హాజరు కాలేకపోయారు. తాజాగా విదేశీ పర్యటన ముగిసిన నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించడంతో బీఆర్ఎస్ వర్గాల్లో ఉద్విగ్నత నెలకొంది. రేపటి విచారణలో ఏం జరుగుతుందన్నది రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఫార్ములా ఈ రేసును తలపెట్టిన తీరుపై గత ఎనిమిది నెలలుగా ఏసీబీ విచారణ జరుపుతోంది. ఈ సమయంలో అనేక అధికారులను ప్రశ్నించగా, కేసులో విదేశాలకు రూ.55 కోట్లు మళ్లించడంపై ముఖ్యమైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రివర్గ ఆమోదం లేకుండా హెచ్ఎండీఏ నిధుల మళ్లింపు అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కేసులో ఇప్పటికే ప్రస్తుత ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి తదితరులను ఏసీబీ విచారించింది. గతేడాది డిసెంబరు 19న ఫార్ములా ఈ రేసుకు సంబంధించి అధికారికంగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, దర్యాప్తు లో భాగంగా కేటీఆర్‌ను కూడా ఒకసారి ప్రశ్నించారు. ఇప్పుడు మరోసారి విచారణకు పిలవడం కేసు వేగం పుంజుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# తల్లికి వందనంతో చంద్రబాబు సరికొత్త చరిత్ర: నాదెండ్ల బ్రహ్మం

అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు, ఆయన కాలకేయ ముఠాకు రాష్ట్రం అభివృద్ధి చెందడం, పేదవాడు సంతోషంగా ఉండటం నచ్చదని, అందుకే తల్లికి వందనం పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం మండిపడ్డారు. సూపర్ సిక్స్‌లో కీలకమైన 'తల్లికి వందనం' పథకం అమలయ్యేసరికి పేటీఎం గొర్రెలకు, వైసీపీ నాయకులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడిందని, ఏమి మాట్లాడాలో తెలియక అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2019 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆర్థిక విధ్వంసంతో 2024 ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏ స్థితికి దిగజారిందో అందరికీ తెలుసని బ్రహ్మం పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వాలంటే అప్పు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి జగన్ జమానాలో ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, ఒకపక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సూపర్ సిక్స్ అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఉత్తి బటన్లు నొక్కి డబ్బా కొట్టుకోవడం జగన్ నైజమని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు నొక్కేసి తనవారికి కాంట్రాక్టు బిల్లులు రిలీజు చేసిన ఘనత జగన్‌దని బ్రహ్మం ఆరోపించారు. జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ తాను ఇవ్వడమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం జమ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌దని అన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బెల్టులు విద్యార్థులకు అందించిన ఘనత నారా లోకేశ్‌దని నాదెండ్ల బ్రహ్మం ప్రశంసించారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం 31 మంది మృతదేహాల గుర్తింపు పూర్తి..

మొదటి పేజి తరువాయి



మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, వీరిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహం కూడా ఉందని, ఆయన డీఎన్ఏ పరీక్ష ఫలితాలు ఇంకా రావాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. సివిల్ ఆసుపత్రి ఏడీఎంఎస్ డాక్టర్ రజనీష్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ "ఇప్పటివరకు 31 మంది వ్యక్తుల డీఎన్ఏ సరిపోలింది, వారిని గుర్తించాం. వీరిలో 12 మృతదేహాలను ఉదయ్‌పూర్, వడోదర, ఖేడా, కుషీనగర్, అహ్మదాబాద్‌లోని వారి స్వస్థలాలకు పంపించాం" అని తెలిపారు. "మిగిలిన వారి ఆప్తుల మృతదేహాలను తీసుకెళ్లేందుకు మరికొన్ని కుటుంబాలు ముందుకు రావాల్సి ఉంది. ఇతరుల డీఎన్ఏ ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది" అని ఆయన వివరించారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ డీఎన్ఏ పరీక్ష ఇంకా కొనసాగుతోందని డాక్టర్ పటేల్ ధ్రువీకరించారు. "ఇప్పటివరకు ఆయన డీఎన్ఏ సరిపోలలేదు. ఫలితం రాగానే సంబంధిత అధికారులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 13 మంది ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని కూడా ఆయన వెల్లడించారు. మృతదేహాలు తీవ్రంగా కాలిపోయి, గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో, వాటిని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు తప్పనిసరి అయ్యాయి. రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్), నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) కు చెందిన ఫోరెన్సిక్ బృందాలు ఈ బృహత్తర గుర్తింపు ప్రక్రియను నిర్వహిస్తున్నాయి. బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఊరట కలిగించేందుకు ఈ బృందాలు అహోరాత్రులు శ్రమిస్తున్నాయి. ఈ నెల 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అదుపుతప్పి సివిల్ ఆసుపత్రి బి.జె. మెడికల్ కళాశాల సమీపంలోని జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమాన ప్రయాణికులు, నేలపై ఉన్న నివాసితులు సహా 260 మందికి పైగా మరణించారు. ఒక ప్రయాణికుడు మాత్రం గాయాలతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదం వల్ల సమీప ప్రాంతాల్లో, ముఖ్యంగా అక్కడి వైద్య విద్యార్థుల వసతి గృహాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

# ఇజ్రాయెల్‌పై సరికొత్త క్షిపణిని ప్రయోగించాం: ఇరాన్

## సరికొత్త బాలిస్టిక్ మిసైల్ సిద్ధమైంది

ఇంటర్నెట్‌డెస్క్: ఇజ్రాయెల్‌పై అత్యాధునిక క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ ప్రకటించింది. ఆ దేశానికి చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఈ విషయాన్ని తెలిపింది. ఆదివారం ఇరాన్ జరిపిన క్షిపణి దాడిలో హజ్ ఖాస్సేం గైడెడ్ బాలిస్టిక్ మిసైల్‌ను వినియోగించారు. ఇరాన్ రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదా మే 4న ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తమ వద్ద సరికొత్త బాలిస్టిక్ మిసైల్ సిద్ధమైందని ప్రకటించారు. అది అమెరికా థాడ్, పేట్రియాట్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ఛేదించుకొని వెళ్లగలదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ వీటిని కూడా వినియోగిస్తోంది. ఈ సరికొత్త క్షిపణి రేంజ్ 1200 కిలోమీటర్లుగా ఇరాన్ పేర్కొంది. దీని వార్ హెడ్ తన గమనాన్ని మార్చుకోగలదని.. అందుకే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదిస్తుందని వెల్లడించింది. దీనికి ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ జనరల్ ఖాసిం సులేమానీ పేరు పెట్టినట్లు చెప్పింది. కాకపోతే దీనిని కచ్చితంగా ఏ ప్రదేశంపై ప్రయోగించిందో మాత్రం వెల్లడించలేదు. నిన్న రాత్రి ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల్లో 200 మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. బెట్‌యామ్ ప్రాంతంలో దాదాపు 35 మంది ఆచూకీ గల్లంతైందని ఆ దేశ మీడియా పేర్కొంది.

ఇరాన్‌తో పోరు రోజుల్లో ముగిసేదికాదు: అమెరికా

ఇరాన్‌తో మొదలైన సంక్షోభం రోజుల్లో ముగిసే విషయం కాదని అమెరికా శ్వేతసౌధం, ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారు. దీనికి కొన్ని వారాల సమయం పట్టొచ్చన్నారు. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్‌కు అమెరికా అనుమతి పరోక్షంగా లభించినట్లు వారు పేర్కొన్నారు.

# నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ మంత్రి పొంగులేటి

ఖమ్మం: ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు.

# పుణెలో ఘోర ప్రమాదం

## నదిలో కూలిన వంతెన.. అనేక మంది గల్లంతు!

ఇంటర్నెట్ డెస్క్: పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న ఓ వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఆరుగురిని స్థానికులు రక్షించినట్లు సమాచారం. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు పోటెత్తారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అనేక మంది నదిలో కొట్టుకుపోయారు. వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. పలువురిని రక్షించినప్పటికీ.. అనేక మంది జాడ తెలియరాలేదు. ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది కేవలం కాలినడక మార్గమే. ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని, అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని చెప్పారు. ఇదిలాఉంటే, మహారాష్ట్రలో అనేక ప్రాంతాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. పుణెతోపాటు, పింప్రీ చించ్వాడ్ ప్రాంతాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో లీడర్ కార్యక్రమం.. టార్గెట్ యూత్

హైదరాబాద్: తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను రాజకీయాల్లోకి రప్పించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

ప్రశ్నించే తత్వానికి ప్రాధాన్యం

తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించే తత్వం అని కవిత పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రశ్నించే ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని స్పష్టం చేశారు కవిత. దీని కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. జులైలో హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని కవిత కోరారు. ఇది ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు.

ప్రజాప్రతినిధుల విధులు

సర్పంచ్ నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు, పరిధి, పరిమితులు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని ఆమె అన్నారు.

యువత పాత్ర

యువత, మహిళలు, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని కవిత పేర్కొన్నారు. చేసే పోరాటాలకు కూడా ఫలితం వచ్చే రోజు వస్తుందని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున.. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళా అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 153కు పెరుగుతాయని, లోక్ సభ సీట్లు కూడా పెరుగుతాయని అన్నారు. కాబట్టి, మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు కవిత.

## పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించిన కేంద్ర అధికారులు

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్, బట్రస్ డ్యాంల నిర్మాణాలను కేంద్ర జల సంఘం బృందం నిన్న పరిశీలించింది. కేంద్ర జల సంఘం సభ్యుడు యోగేశ్ పైథాంకర్, చీఫ్ ఇంజనీర్ హెచ్.ఎస్. సెనెగర్, ప్రాజెక్టు అథారిటీ చీఫ్ ఇంజనీర్ రమేశ్ కుమార్ బృందం తొలుత ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకుని ప్రాజెక్టు నమూనాను పరిశీలించింది. అనంతరం ప్రాజెక్టు నిర్మాణంలో సీపేజీ నివారణ కోసం నిర్మిస్తున్న బట్రస్ డ్యాం, డయాఫ్రం వాల్, గ్యాప్-1 నిర్మాణ పనులను, ఎగువ, దిగువ కాపర్ డ్యాంలు, స్పిల్ వే ప్రాంతాలను, కాంక్రీట్ మిక్సింగ్ ల్యాబ్ లను పరిశీలించింది. కేంద్ర జల సంఘం బృందానికి సీఈ కె. నరసింహమూర్తి, ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఈఈలు బాలకృష్ణ, శ్రీనివాస్ సంబంధిత వివరాలను తెలిపారు. ఈ బృందం పలు విషయాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేసి, పనులు జరుగుతున్న తీరు, తదితర విషయాలను అడిగి తెలుసుకుంది. ప్రస్తుతానికి నిర్మాణానికి ఆటంకం లేదని, భవిష్యత్తులో వరద వస్తే ఎలా అని సి.డబ్ల్యు.సి. బృందం సందేహం వ్యక్తం చేయగా, వరద వచ్చినా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులకు ఎలాంటి ప్రతిబంధకం ఎదురు కాకుండా ఉండేలా 19 మీటర్ల ఎత్తులో వరదను తట్టుకునేలా చర్యలు తీసుకున్నామని, ఇది 20 నుంచి 22 మీటర్లకు చేరుకున్నా పనులు సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. జులై నుంచి గోదావరి వరద ప్రవాహం పెరిగినా అక్టోబర్ చివరి నాటికి తగ్గిపోతుందని ఇంజనీర్లు వివరించారు.

# ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించేది లేదు



వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించడం మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌక ధరల దుకాణాలను పెంచడం, నగదు లేదా కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ప్రజాభిప్రాయం ఇలా

పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది, పర్వాలేదని 23.1 శాతం మంది చెప్పారన్నారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారన్నారు. ఆస్పత్రి సేవలు క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారని చెప్పారు. ఆలయాలలో సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బాగుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావుందని భక్తులు చెప్పారన్నారు. ఏపీఎస్ఆర్టీసీలో శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బాగుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారన్నారు. దీపం-2లో ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారని అధికారులు వివరించారు. నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బాగుందని 73.8 శాతం చెప్పారన్నారు.

ఎరువుల లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారన్నారు. సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం, తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం, పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్‌లో స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారన్నారు. ఇసుక రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, రెవెన్యూ ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం, పంచాయతీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం, ఎన్టీఆర్ వైద్య సేవ అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా అవినీతి లేదని 78.5 శాతం తెలిపారన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

హైదరాబాద్: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

# ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి



మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు. పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది..

# రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

మొదటి పేజి తరువాయి




"తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గుద్ది" అంటూ ఎద్దేవా చేశారు.

# అసనగిరి గిరిజనులకు మెరుగైన వైద్యం చేయించిన తాసిల్దార్ ఏ వేణుగోపాల్





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సుందరకోట పంచాయతీ శివారు అసనగిరి గ్రామ గిరిజనులు 13వ తేదీ శనివారం తెల్లవారుజామున 15 మంది గిరిజనులు బయలుదేరి మోదకొండమ్మ దర్శనానికి బయలుదేరి ఇంటి వద్ద నుండి తినుబండారాలు పులిహార వాటర్ ప్యాకెట్లు పట్టుకొని వెళ్ళగా శనివారం దర్శనం చేసుకుని అనంతరం పులిహార తిని వాటర్ ప్యాకెట్లు తాగి న అనంతరం కొంత సమయానికి ఫుడ్ పాయిజన్ అయ్యి అందరికీ వాంతులు విరోచనాలు రావడం వల్ల పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ ఆదివారం మరల గిరిజనులు అస న గిరి వచ్చేసరికి వాంతులు విరోచనాలు బయలుదేరడంతో అది తెలుసుకున్న నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం నాతవరం ప్రాథమిక ఆరోగ్య అందాన్ని తీసుకొని వచ్చి వైద్యం చేయగా అది తెలుసుకున్న నాతవరం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ తన రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆసుపత్రిని సందర్శించి గిరిజనులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం కోసం డాక్టర్ ఎం రమేష్ నాయుడు తో మాట్లాడి 108 మరియు మూడు వాహనాల్లో గిరిజనులను నర్సీపట్నం ఏరు ఆసుపత్రికి పంపి వారికి ఆర్థిక సహాయం చేసి పంపించడం జరిగింది నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో జాయిన్ అయినా గిరిజనులకు వైద్యులు మెరుగైన వైద్యం చేశారని ప్రస్తుతానికి అందరూ సురక్షితంగానే ఉన్నారని ఇటువంటి ఇబ్బంది లేదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవిన్యూస్ సిబ్బంది రిసర్వే డిటి వేమల శివ నాతవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ భీమరాజు నాతవరం ఎంపీపీ సాగన లక్ష్మి మూర్తి ప్రేమ సాయి నవ కిసాన్ ఎఫ్ఈఓ గాడి చంద్రిక సింగంపల్లి రామనాయుడు డైరెక్టర్ గిరిజనులు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలైన అందించాలి ప్రభుత్వ ఉద్యోగులుగానైనా గుర్తించాలి

సిఐటియు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలు నిరసన



**వేపాడ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు సంక్షేమ పథకాలైన అందించాలని లేదా ప్రభుత్వ ఉద్యోగులుగానైనా గుర్తించాలని సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు నాయకులు చల్లా జగన్ ఆధ్వర్యంలో తమ నిరసన తెలియ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అంగనవాడిలలో పని చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు పేద కుటుంబాలకు చెందిన వారు ఉన్నారని, పేద గర్భిణీ బాలింతలకు చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నామని అంగనవాడిలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ రూ.12 వేల లోపు ఆదాయం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించిందని కానీ అంగన్వాడీ వర్కర్లుకు రూ.11వేల500లు, హెల్పర్ మినీ వర్కర్లకు రూ.7 వే లు మాత్రమే ఇస్తున్నారన్నారు. కానీ అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదయినందున సంక్షేమ పథకాలు అందడం లేదని అంగనవాడి కార్యకర్తల పిల్లలకు తల్లికి వందనం పథకం అలాగే రిటైర్ అయిన వారికి పెన్షన్, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగులని తిరస్కరిస్తున్నారని కావున అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని తమ నిరసనతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ జె.రాములమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి.బేబీ రాణి,ప్రధాన కార్యదర్శి కె సుబ్బారావమ్మ ఆదేశాల మేరకు ఈ నిరసన చేపట్టడం జరిగిందన్నారు. ఈ విషయంపై స్పందించిన తహశీల్దార్ జే. రాములమ్మ ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాలుగు సెక్టార్ల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ఈ వారం అన్న క్యాంటీన్ దాతగోకవరం మండలం టిడిపి యువనేత పల్లెల బాబి ప్రసన్న దంపతులు





**కాకినాడ జిల్లాజగ్గంపేట జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు గోకవరం మండలం టిడిపి యువనాయకులు పల్లెల బాబి సతీమణి శ్రీమతి ప్రసన్న పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు,గంధ్రెడ్డి సన్యాసిరావు, పైల శ్రీనివాసరావు, చిటికెల పాండు, బదిరెడ్డి దుర్గాప్రసాద్, పదిలం శివ, బండారు వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, దాపర్తి సీతారామయ్య, దేగల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలన మొత్తం
# మోసమే ముదునూరి మురళీ కృష్ణంరాజు




**శంఖవరం, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ఏడాది పాలన అంతా మోసమేనని,సూపర్ సిక్స్ అమలు చేసేసానంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నేత,నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో జగన్ అంటే నమ్మకం.చంద్రబాబు అంటే మోసం అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది..ఈ కార్యక్రమంలో పాల్గొన్న మురళీకృష్ణరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, చంద్రబాబు హయాంలో మోసం, అరాచకం, ఆటవిక పాలనను ప్రజలు చూస్తున్నారన్నారు. బాబు ప్రజలకు చేసిన మోసాలపై,లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలుపై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు.తల్లికి వందనం పథకం అందరికీ ఇస్తామని ఆడపడుచులు ను మోసం చేశారని,లక్షల మంది లబ్ధిదారులను ఈ పథకం నుంచి తొలగించి బాబు దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. చంద్రబాబు ఏడాది పాలనపై రాష్ట్ర ప్రజలు జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం అని ఒక నిర్ణయానికి వచ్చారని మురళీకృష్ణ రాజు తెలిపారు.

# వాహనాలు అధిక లోడుతో వెళితే అన్ని అనర్థాలే

రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్.



**ఆలమూరు, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** వాహనాలు అధిక లోడుతో వెళితే అన్ని అనర్థాలే జరుగుతాయని, దానిని గుర్తించిన ప్రభుత్వం నూతన కఠిన వాహన చట్టాలను ప్రవేశపెట్టిందని, ఎవరైనా గీత దాటితే వారిపై చర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ హెచ్చరించారు. ఆలమూరు మండలం జొన్నాడ సెంటర్ వద్ద సిఐ విద్యాసాగర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా పరిమితికి మించి అధికలోడుతో వెళుతున్న వాహనాన్ని గుర్తించి వాహనానికి నూతన వాహన చట్ట ప్రకారం రూ. 20 వేలు అపరాధ రుసుము విధించి, తక్షణం ఆ సొమ్మును స్థానికంగా గల ఈ సేవ ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమ చేయించారు. అలాగే పలు వాహన డ్రైవర్లతో పాటు ద్విచక్ర వాహనదారులకు తమ వాహనాలకు సంబంధించిన అన్ని దస్త్రాలు వాహనంతో ఉంచుకోవాలని, అలాగే ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వారికి అవగాహన కల్పించారు. అలాగే మైనర్లకు వాహనాలను ఇస్తే వారి కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని భ్రష్టు పట్టించారు

జీవన్ రెడ్డిని పార్టీ నుంచి తొలగించాలి..
-జిల్లా బిఆర్ఎస్ పార్టీ బాధ్యతల నుంచి తప్పించాలి..
-మాజీ ఎంపీ కవిత ఓటమికి జీవన్ రెడ్డే కారణం..
-ప్రశ్నించిన నాయకుల పైనే కేసులు బనాయించారు..
-17 నెలల నుండి నియోజకవర్గంలో పర్యటించలేదు..
-ఆరోపించిన బిఆర్ఎస్
మాజీ జిల్లా కార్యదర్శి అర్గుల్ సురేష్..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి భ్రష్టు పట్టించారని, సొంత పార్టీ బిఆర్ఎస్ మాజీ జిల్లా కార్యదర్శి అర్గుల్ సురేష్ ఆరోపించారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 17 నెలల నుండి ఆర్మూర్ నియోజకవర్గంలో కనిపించకుండా పోయారని, జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్టీ నియోజకవర్గం ఇన్చార్జిగా ప్రకటించకున్న రాజేశ్వర్ రెడ్డి నియోజకవర్గం ఇన్చార్జి అంటూ అనేక అక్రమాలకు తెరలేపారని, ఇద్దరు అన్నదమ్ములు ఐలాపూర్ సుదర్శన్, దాదన్న గారి విట్టల్ జడ్పిటిసి, ఎంపీటీసీ పార్టీ టికెట్లు ఇచ్చి వారే ఓడించారన్నారు. కల్వకుంట్ల కవితకు దగ్గరగా ఉన్నారని కక్షగట్టి ప్రసాద్ రావు, మోహన్ రావులపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించింది జీవన్ రెడ్డే నని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు మైలారం బాలు కారును ఎవరు దగ్ధం చేశారు జీవన్ రెడ్డి చెప్పాలన్నారు. నాయకులు, కార్యకర్తలను బిచ్చగాళ్ల కంటే హీనంగా చూశారని, అందరి ఎదుటనే అవమానించేవారన్నారు. బిఆర్ఎస్ పార్టీని జీవన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి లు జాగీర్గా భావించారని చెప్పారు. వెంచర్ల పేరుతో రాజేశ్వర్ రెడ్డి కోట్ల రూపాయలు సంపాదించి, గుట్టలు, ప్రభుత్వ, అసైన్డ్ భూములను స్వాహా చేశారని ఆరోపించారు. జీవన్ రెడ్డి మాల్ మొదట సడక్ ప్రమోద్, అంజా గౌడ్ పేరిట ఉంటే నమ్మించి మోసం చేశాడన్నారు. వారికి ఇవ్వవలసిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదని, సొంత బంధువులకు బ్యాంకు రుణాలలో సాక్షులుగా పెట్టి కోట్ల రూపాయలు తీసుకొని చెల్లించకపోవడంతో వారు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తీసుకొచ్చారని, మాజీ ఎంపీ కవితతో సంబంధాలు ఉన్నవారిపై కక్షగట్టి జీవన్ రెడ్డి అనేక ఇబ్బందులకు గురి చేశాడని, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకుల వద్ద డబ్బులు తీసుకుని వాడుకున్నాడని, జీవన్ రెడ్డి పై ఈడీ అధికారులు దాడి చేసి అక్రమ ఆస్తులను వెలికి తీయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు ఎవరిని చూసి ఓట్లు వేయాలని ప్రశ్నించారు. కేసీఆర్ అరాచక వాదులు, కబ్జాదారులను బిఆర్ఎస్ పార్టీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని జిల్లా అధ్యక్షుడు బాధ్యతల నుండి తొలగించాలని కెసిఆర్, కేటీఆర్ లను కలిసి విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు రాచర్ల దశరథ్, నాయకులు రాజన్న, సోహెల్, రాజు తదితరులు ఉన్నారు.

## మండపేట పట్టణ తెదేపా సంస్థాగత
# ఎన్నికల అబ్జర్వర్ గా వంటిపల్లి సతీష్



**ఆలమూరు, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** మండపేట పట్టణ తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ గా ఆలమూరుకు చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఆలమూరు కో ఆపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ వంటిపల్లి సతీష్ నియమితులయ్యారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదేశాల మేరకు అబ్జర్వర్ గా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. వంటిపల్లి సతీష్ కు పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం




**వేపాడ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కొలువుదీరిన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్గా చొక్కాకుల మల్లు నాయుడుతో పాటు వేపాడ మండలానికి సంబంధించి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా కోటాన అర్జునరావు,జనపు రేడ్డి సన్యాసమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారికి మండల వాసులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఈనెల 20న మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ



**వేపాడ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 20న అనగా శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్తు సమావేశ భవనం లో మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి 29 గ్రామ పంచాయితీల సర్పంచులు ఎంపీటీసీలతో పాటు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని అయన కోరారు.

# వైభవోపేతంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణం




**వేపాడ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వేపాడలో వేంచేసిన కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 10వ వార్షికోత్సవ వేడుకలను వైభవోపేతంగా సోమవారం నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఆలయ ధర్మకర్త రాపర్తి చిరంజీవి ప్రసాదు సారధ్యంలో ప్రత్యేక పూజలు స్వపన తిరుమల అష్టోత్తర శతనామాలతో అభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనకాపల్లి వేద పండితులు చక్రవర్తి బృందంచే అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామికి కల్యాణోత్సవం నిర్వహించారు. దాతలు భక్తులు సహకారంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. వేలాది మంది భక్తులు హాజరై అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు దంపతులు, మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.


# మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం



**వేపాడ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కొలువుదీరిన సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్గా చొక్కాకుల మల్లు నాయుడుతో పాటు వేపాడ మండలానికి సంబంధించి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా కోటాన అర్జునరావు,జనపు రేడ్డి సన్యాసమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారికి మండల వాసులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.


# విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



**ఆలమూరు, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జొన్నాడ గ్రామంలో ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను సోమవారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మెర్ల శ్రీనివాస్ అధ్యక్షతన, ప్రధానోపాధ్యాయులు అనంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు విద్యార్థులకు అందజేశారు. పంపిణీ చేసిన మిత్ర కిట్లను వారు పరిశీలించారు. అందించిన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బూట్లు, సాక్సులు, డిక్షనరీలు, బ్యాగులు, బెల్టులు సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా అందిస్తున్న ఈ పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. అలాగే రాబోయే కాలంలో పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాస్,ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి (దొరబాబు), తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), తాడి మెహర్ ఆదిత్య రెడ్డి, నల్లిమిల్లి రామారెడ్డి, జనిపల్లి సుబ్రహ్మణ్యం, చింతలపూడి శ్రీనివాస్, చెల్లె ప్రేమ్ కుమార్, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి ,పోలినాటి కుమార్ బాబు, యాళ్ళ వినోద్ పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారి డి ఉమాదేవి బదిలీ



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** మండల వ్యవసాయ శాఖ అధికారిగా విధులు నిర్వహించిన డి ఉమాదేవి సాధారణ బదిలీల్లో భాగంగా విశాఖపట్నం బదిలీ అయింది. రెండేళ్ల పాటు విధులు నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారి డి ఉమాదేవి రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు అందించే అధికారిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. వ్యవసాయ శాఖలో రాజకీయ ప్రమేయం లేకుండా రైతులే ముఖ్యమనే భావనతో విధులు నిర్వహించారు. అయితే ఆమె స్థానంలో టెక్కలి మండలంలో వ్యవసాయ శాఖ అధికారిక విధులు నిర్వహిస్తున్న భాను ప్రియాంక ఇక్కడ కు బదిలీ అయినట్లు తెలిసింది. అయితే అధికారి ఎప్పుడు విధుల్లో చేరతారు వేచి చూడాల్సిందే.

అఖండ భూమి

మంగళవారం 17-06-2025

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ విద్యార్థి పరిషత్ శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీరూరల్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీతో పాటు, యూనిఫామ్, షూస్, టైప్, బెల్ట్ అంటూ విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడి చేస్తున్నారు తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి ముదిరాజ్ మాట్లాడుతూ విద్య హక్కు చట్టం ప్రకారం నిబంధనలకు అనుకూలంగా తక్కువ ధరలకు అమ్మాల్సిన పుస్తకాలని ధనార్జనే ధ్యేయంగా అధిక ధరలకు విక్రయిస్తూ బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారు అనుమతులు లేని పాఠశాలలు సైతం కొత్త అడ్మిషన్లు తీసుకుంటూ పుస్తకాలు విక్రయిసున్నా కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు పాఠశాలల యజమాన్యాలు బయట షాపులలో మాట్లాడుకుని వారి చేత విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి అక్కడికే పంపిస్తున్నారు విద్య సంవత్సరం ప్రారంభం కాకముందు నుండి పుస్తకాలు యూనిఫామ్ అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని విద్యశాఖ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది ఏదైతే అనుమతి లేని పాఠశాలలు పుస్తకాలు యూనిఫామ్లు అధిక ధరలకు విక్రయిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున డీఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామనిహెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు అల్లూరి ముదిరాజ్ టౌన్ ప్రెసెంట్ విజయ్, రాజు, భాస్కర్, అశోక్, రమేష్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఊరు వాడ నగరం... అమ్మ బైలెల్లి నాదో తల్లి బైలెల్లి నాదో పోతురాజుల విన్యాసాలు

రాజకీయ నేతల మొక్కుబడులు....







**హైదరాబాద్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కే.బి రాజు, బోనాల పండగలకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తుంది, జూన్ 26 వతేదీ నుండి ప్రారంభం కానున్నాయి, నగరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు భారీ ఎత్తున జరుపుకోవడం తెలిసిన విషయమే,హైదరాబాద్ లోని గోల్కొండలో అమ్మవారికి జూన్ 26న బోనం సమర్పిస్తారు. జూన్ 29వ తేదీన విజయవాడ కనకదుర్గమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. జూలై 2వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. జూలై 4న జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్నారు. జులై 10న ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు ఎక్కిస్తారు.జూలై 14న రంగం, అమ్మవారి ఘటం ఊరేగింపు కార్యక్రమాలను కొనసాగిస్తారు. జూలై 15న చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. జూలై 17న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బోనం అందిస్తారు. జూలై 20న పాతబస్తీ, లాల్ దర్వాజా సింహవాహిని బోనాల జాతరను ప్రారంభిస్తారు. జులై 21న ఘటాల ఊరేగింపు కార్యక్రమం ప్రారంభమవుతుంది. జూలై 21వ బోనాల పండుగ కార్యక్రమం ముగుస్తుంది. దీంతో తెలంగాణలోని వాసులు బోనాల పండుగ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి బోనాల ఊరేగింపు చేయాలని ఆసక్తిగా ఉన్నారు. అమ్మవారికి బోనాల సమర్పిస్తే వారి ఇంట్లో సాక్షాత్తు అమ్మవారు కొలువై ఉంటారని ప్రతి ఒక్కరూ విశ్వసిస్తారు.

## హరితహారం కార్యక్రమం నిర్వహిస్తున్న భీంగల్ మున్సిపల్



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈరోజు భీంగల్ మున్సిపల్ పట్టణ పరిధిలో ఐదో వార్డు లో చెట్లు నాటడం మరియు చెట్లు పంచడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రమీలత కన్నె సురేందర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో దాన్ని బాధ్యత తీసుకొని చెట్లని కాపాడడం ఈ కార్యక్రమంలో భీంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు %యి% నరసయ్య ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లూరి శ్రీనివాస్ వాక మహేష్ తోట సతీష్ మందుల కిరణ్ రాము బైన్ల మహేష్ మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది ఆశ వర్కర్ మరియు ఐదో వార్డ్ ప్రజలు పాల్గొనడం జరిగింది భీంగల్ సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ భీంగల్ ప్రజలందరూ ఇంటికి రెండు చెట్లు పెట్టి బెంగళూరు సిటీ లాగా చెట్లు పెంచవలసిందిగా కోరుకుంటున్నా అని సర్వసమాజా అధ్యక్షుడు నీలం రవి భీంగల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఈరోజు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి






**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న రైతు నేస్తం, రైతు భరోసా ప్రారంభ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా వివిధ రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారంలో భాగంగా భీంగల్ మండల్ మెండోరా గ్రామ రైతు వేదికలో పాల్గొన్న నోడల్ ఆఫీసర్ భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ గారు ముచ్కూర్ పిఎసిఎస్ చైర్మన్ బంగ్లా దేవేందర్, ఏఎంసీ డైరెక్టర్ చిన్నారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కన్నే సురేందర్, ప్రేమలత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భద్ర స్వామి పట్టణ అధ్యక్షుడు జేజే నరసయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, దేవనపల్లి మాజీ సర్పంచ్ గడ్డం గంగాధర్, భీంగల్ వి డి సి అధ్యక్షులు నీలం రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శేఖర్, రాములు నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 61వ సారి రక్తదానం చేసిన పడిహార్ కిరణ్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 16 (అఖండ భూమి న్యూస్)బీ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గర్భవతికి అత్యవసరంగా రక్తం అవసరం ఉంటే రక్తం దానం చేసిన పడిహార్ కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎంతమందికి రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఇది 61 వ సారి రక్తదానం చేయడం అన్నారు అవసరం ఉన్నవారికే కాకుండా ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం దక్కాలని డివిజన్ల వారీగా కమిటీలు వేయాలని... భేరి రామచందర్ యాదవ్ ఆదేశించారు





**హైదరాబాద్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ కమిటీ నిర్మాణం క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. బీసీ కులాల బీసీ సంఘాల ఐకమత్యం కొరకు రాజ్యాధికార సాధనలో భాగంగా గ్రామ గ్రామాన పట్టణాల్లోనూ ప్రతి కాలనీలో బిసి సంఘాలు కమిటీలు ఏర్పాటు చేసే క్రమంలో కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బీసీ ఆఫీసులో కొండాపూర్ డివిజన్ బీసీ మహిళా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, విజయలక్ష్మిని కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలిగా నియామకం జరిగింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుండి గ్రామీణ ప్రాంతమైన పల్లెటూర్ల వరకు బీసీ కమిటీలు సంఘాలు ఏర్పాటు చేద్దామని బీసీ ఐక్యవేదిక బీసీ ఫెడరేషన్ ముందుకు వచ్చింది. కొండాపూర్ డివిజన్ బీసీ కార్యకర్తలు నాయకుల ఆహ్వానం మేరకు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్ తన ప్రసంగంలో మహిళలందరూ ఏకం కావాలని ప్రతి కాలనీలో సంఘాలు ఏర్పాటు చేయాలని కాలనీ లోఎలాంటి సమస్యలు ఉన్న కుటుంబాల పరంగా బీసీల అందరికీ మేమున్నామని ప్రభుత్వం బీసీలది అయితే అన్ని సమస్యలు తీరుతాయని గ్రామ స్థాయి నుండి హైదరాబాద్ పట్టణం వరకు బీసీ సంఘాలు ఏర్పాటు చేస్తామని అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలందరిని ఏకం చేస్తామని బీసీ సీఎం అయ్యే వరకు నిద్రపోమని ఇందులో భాగంగా మహిళలు యువత మరియు బిసి లందరూ ఏకమై ఐకమత్యంతో పోరాటంలో పాల్గొనాలని, అధికారం బహుజనులకు వచ్చేవరకు పోరాడుదామని అందరు సహకరించాలని కోరడం జరిగింది. ఓటు ఆయుధం మన ఓటు మనవాళ్ళకి వేసుకుని గెలిపించుకుందాం. స్థానిక ఎన్నికల్లో మన సత్తా చూపెడదామని పేర్కొన్నారు. బేరి రామచందర్ యాదవ్ తో, ఆర్కే సాయన్న ముదిరాజ్ ,అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, బి కృష్ణ నర్సింగ్ ముదిరాజ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్ సాయిలు మహిళా కోఆర్డినేటర్ లలితారాణి నూతనంగా నియమితులైన విజయలక్ష్మి మహిళా సంఘాలు బీసీ.ఎస్సీ. ఎస్టీ. మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సోమవారం ఆయా శాఖల అధికారులకు సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా పెంచల మంజూరు తదితర అంశాలపై అర్జీలు ఈరోజు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 135 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్, కామారెడ్డి ఆర్ డి ఓ వీణ అలాగే జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలి

వర్షం కాలంలో సిజనల్ వ్యాధులు వ్యాప్తించకుండా చూడాలి.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.




**సూర్యాపేట, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఇంటికి వెళ్లి మునిసిపల్ సిబ్బంది అవగాహన కల్పించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం 14 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా 15 వ రోజు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు,టైర్లు,చెట్ల తొట్టిలలో నీరు నిల్వ ఉండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు.ఎప్పటి కప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లలో ప్రజలు నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివ సించాలని అన్నారు.గృహ, వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికరమయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు.వీధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెంపుడు కుక్కల మెడకు బెల్ట్ లు, టీకాలు వేయించాలి అన్నారు.నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించాలి.చిరు వ్యాపారాలు చేసుకునే వారిని గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాలు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవాలి.వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడంతో పాటు రానున్న వర్షా కాలంను దృష్టిలో పెట్టుకొని శిథిలావస్థలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాల వారికీ నోటీసులు జారీచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్,డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరద, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్,వార్డ్ అధికారి, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,వార్డు సభ్యులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## కన్నాల గ్రామ శివారులో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్




**బెల్లంపల్లి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సోమవారం ఎంసిపిఐ(యూ )పార్టీ ఆఫీసులో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పశులేటి వెంకటేష్ మాట్లాడుతూ..బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల శివారులో అప్పటి బిఆర్ఎస్ పార్టీ నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు అందించాలని రెండు సంవత్సరాలుగా కొన్ని వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని వానకు తడిసి ఎండకు ఎండి పెచ్చులు ఊడిపోతున్నా కూడా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకపోవడం అనేది చాలా సిగ్గుచేటన్నాడు.గుంట జాగ కూడా లేని నిరుపేదలు ఎంతోమంది బెల్లంపల్లి పట్టణంలో ఉన్నారని అసలైన నిరుపేదలను గుర్తించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది. ఆ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్నాయని వెంటనే బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే,మంచిర్యాల జిల్లా కలెక్టర్,బెల్లంపల్లి ఆర్డీవో లు స్పందించి బెల్లంపల్లిలో రెక్కడితే గాని డొక్కాడని నిరుపేదలు ఉన్నారని వారికి వెంటనే ఆ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని,లేని ఎడల ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు...

## జిహెచ్ఎంసి సిబ్బందితో జోనల్ కమిషనర్ సమావేశం




**శేరిలింగంపల్లి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కుడుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని వర్షాకాలంలో సరైన నీటి పారుదల నెట్వర్క్ క్లియర్ వాటర్ లాగింగ్ పాయింట్ల కోసం మెరుగైన సమన్వయాన్ని నిర్ధారించడానికి జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది, హైడ్రా సిబందితో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాగా శేరిలింగంపల్లి 106 డివిజన్లోని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని జిహెచ్ఎంసి సిబ్బంది చర్యలు తీసుకొని నీటిని తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు, సభలు సమావేశాలు పెట్టుకొని ఒక్క సమస్య కూడా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో పరిష్కారం కావడం లేదని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నట్లుంది, నాలుగు నుండి ఆరు ఏడు అంతస్తుల వరకు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం నుండి అనుమతులు ఎలా ఇస్తున్నారో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువస్తామని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డును గేలుసుకున్న కలెక్టర్ ను అభినందించిన రెడ్ క్రాస్ ప్రతినిధులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో రక్తదాతల సహకారంతో బ్లడ్ డొనేట్ చేసినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డును రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గెల్చుకున్నందుకు సోమవారం ఆయనను కలెక్టరేట్లో సొసైటీ ప్రతినిధులు అభినందించారు. జిల్లాలో రక్తదాతల చేత రోగులకు రక్తం సేకరించే విధంగా కలెక్టర్ సహకారం తో మరింత సేకరణ జరిగే విధంగా సహకరించాలని కోరారు. ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో మొక్కను నాటిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఐఏఎస్ నేటితో కామారెడ్డి జిల్లాలో బాధ్యతలు చెప్పటి ఒక సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా కలెక్టరేట్ కార్యలయ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్, జిల్లా అధికారులు, టీఎన్జీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం యోగా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21 న ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు జరుగనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పత్రికా విలేకరులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ గారు, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్, ఆర్డిఒ వీణ, డిఎంహెచ్ఒ చంద్రశేఖర్, ఆయుష్ నోడల్ ఆఫీసర్ డా. వెంకటేశ్వర్లు, ప్రకృతి వైద్యాధికారి డా. దేవయ్య, ఆయుష్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఆకుల శ్రీకాంత్, ఎన్ఎచ్ఎమ్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ పద్మజ, యోగా శిక్షకులు లింగమూర్తి తదితర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో యువత రాజకీయాల్లోకి రావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇంద్రకరణ్ రెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పదవిరావడంతో బీబీపేట మండలం యూత్ అధ్యక్షుడు మల్లుగారి మహేష్ సోమవారం రోజు ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ రాజకీయాల్లో యువత పాత్ర కీలకం కాబోతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య రాజకీయాల్లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి నిజాయితీ కలిగిన నేతలుగా ఎదుగుతారని సూచించారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషించి అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు మల్లుగారి మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరకాల రవి, బీబీపేట్ ప్రెసిడెంట్ నాగరాజు, జనగామ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఇస్సనగర్ యూత్ ప్రెసిడెంట్ కనకరాజు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 17-06-2025

## యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సమయపాలన పాటించని వైద్యులు

# నిద్రమత్తులో డిప్యూటీ డైరెక్టర్, ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి

**యానాం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** యానాం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సోమవారం ఉదయం 8 గంటలకు విధులకు రావలసిన ఆర్థోపెడిక్(ఎముకల వైద్యులు)ఉదయం 9:30 అవుతున్నా విధులకు రాకపోవడం పై రోగులు సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులను వివరణ అడగగా కొంతసేపట్లో వచ్చేస్తారు వేచి ఉండండని చెప్పడంపై ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ మరియు డిప్యూటీ డైరెక్టర్ల పై ఆవేదన వ్యక్తం చేసిన రోగులు.ప్రతిరోజు వైద్యులు కొంతమంది సమయపాలన పాటించకుండా ఇష్టానురాజ్యంగా వచ్చి వెళుతున్నారని పలువురు సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులకు ప్రజలు- రోగులు ఫిర్యాదు చేసినా ఆసుపత్రి సిబ్బంది స్పందించక పోవడంపై యానాం ప్రాంతీయ పరిపాలన అధికారికి ప్రజలు-రోగులు ఫిర్యాదులు చేస్తే మీ-ఫిర్యాదును ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ కు బదిలీ చేయబడిందని,మీ సమస్య పై డిప్యూటీ డైరెక్టర్ స్పందిస్తారని ప్రాంతీయ పరిపాలన అధికారి చెప్పడం




హాస్యాస్పదంగా ఉందని ప్రజలు-రోగులు వాపోయారు.. వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించకుండా ఇష్టానురాజ్యంగా వచ్చి వెళుతున్నారని గతంలో ఎన్నెన్నో ఫిర్యాదులు డిప్యూటీ డైరెక్టర్ కు ప్రజలు పదే-పదే ఫిర్యాదులు చేసినా కనీసం స్పందించనైనా స్పందించిని దాఖలాలు లేవని,ఇదే విషయంపై ఉన్నతాధికారి అయిన ప్రాంతీయ పరిపాలన అధికారికి ప్రజలు ఫిర్యాదులు చేసినా సమయపాలన పాటించకుండా తప్పు చేస్తున్న వైద్యులు-అధికారులకే అండగా నిలుస్తున్న వ్యక్తి ప్రాంతీయ పరిపాలన అధికారి అని వాపోతున్న ప్రజలు.ప్రాంతీయ పరిపాలన అధికారి యానం నియోజవర్గంలో ఉన్నడా? నిద్రపోతున్నాడా? అని ప్రజలు-రోగులు గుసగుసలాడుకుంటున్నారు.. యానాం నియోజకవర్గంలో గతంలో చూడలేని వింతపరిపాలన ప్రాంతీయ పరిపాలన అధికారి మునుస్వామి సాగిస్తున్నాడని వాపోతున్న ప్రజలు. ఇకనైనా ప్రాంతీయ పరిపాలనాధికారి సమయపాలన పాటించకుండా ఇష్టానురాజ్యంగా వచ్చి వెళుతున్న ఉద్యోగులు వైద్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు-రోగులు కోరారు.

# అంబేద్కర్ రాజ్యాంగం గుర్తొచ్చింది ఇప్పుడేనా

**సభ్యుడు మేకల కృష్ణ**

**వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతూ చేసిన వ్యాఖ్యలు**

**శంఖవరం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** నేటి అంబేద్కర్ రాజ్యాంగ పాలన బెటర్... నాటి 'రాజారెడ్డి రాజ్యాంగం' కన్నా!" అంటూ జిల్లా టెలికమ్యూనికేషన్ సలహా మండలి సభ్యుడు మేకల కృష్ణ ఘాటైన విమర్శలు చేశారు. 2019-2024 మధ్య కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగం అనే పదమే వినిపించలేదని, ఇప్పుడు మాత్రం 'అంబేద్కర్ రాజ్యాంగం' అంటూ గొంతెత్తటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. "జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం పైన మాటల దాడులు చేసినప్పుడు అంబేద్కర్ రాజ్యాంగం ఎక్కడ ఉండేది?" అని ప్రశ్నించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు భార్యను అసెంబ్లీ సాక్షిగా అవమానించినప్పుడు రాజ్యాంగ విలువలు గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. దళిత యువకుడి శిరోముండనం ఘటన గుర్తు చేశారు "సీతానగరంలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకున్న దళిత యువకుడిని, పోలీసుస్టేషన్‌లోనే హింసించి, శిరోముండనం చేయించి, బాధితుడిపైనే కేసులు పెడితే అప్పుడు రాజ్యాంగం గుర్తుకు రాలేదు" అని గుర్తు చేశారు. నర్సీపట్నంలో మాస్క్ అడిగినందుకు హెల్త్ డాక్టర్‌ను చంపిన ఘటనలో న్యాయం జరగలేదని దుయ్యబట్టారు.అవినీతి అధికారుల పాలనఅవినీతి %ఖాూా, ఖ్రూా% అధికారులకు పాలనలో కీలక పదవులు ఇచ్చి, వారిని గజదొంగల్లా వ్యవహరింపజేసిన జగన్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అన్నదాతల భవిష్యత్తును నాశనం చేసిన దాఖలాలన్నీ మరిచిపోవడం లేదు అని అన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఓటమికే కాదు... రాష్ట్రాభివృద్ధికి మచ్చతెచ్చే విధంగా వైసీపీ వ్యవహరించిందన్నారు. "రాజ్యాంగానికి న్యాయం చేస్తున్నది కూటమి ప్రభుత్వం" ప్రస్తుత కూటమి ప్రభుత్వం బడ్జెట్ పరంగా ఎన్నో కష్టాలు ఉన్నా ప్రజల కోసం పని చేస్తోందని తెలిపారు. గతంలో తప్పుడు కేసులు పెట్టిన నాయకులను, అధికారులను శిక్షించడమే రాజ్యాంగ పరిరక్షణ అని వివరించారు. "అదే దొరికినపుడు వైసీపీ నేతలు రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ అరవడం విడ్డూరం" అని అన్నారు. "సిగ్గుపడాలి వైసీపీ నేతలు" "తమ పాలనలో ప్రజల ఆస్తులు దోచి, పాలనను అప్పుల్లో ముంచినవారు, నేడు విమర్శలు చేయడం సిగ్గుచేటు" అని మండిపడ్డారు. మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. సూపర్ సిక్స్ అమలు వేగవంతం నేటికే తల్లికి వందనం పథకం అమలుతో ప్రతి ఇంట్లో ఉన్న పిల్లల సంఖ్య ప్రకారం తల్లుల ఖాతాల్లోకి రూ.13,000 చొప్పున జమ చేయడం జరిగిందని, త్వరలోనే రైతు భరోసా, ఉచిత బస్సు, మహిళలకు రూ.15,000 ప్రోత్సాహకాలు అమలులోకి




రానున్నాయని తెలిపారు.

# పొగాకు రైతుల కష్టాలు తీర్చిన కూటమి ప్రభుత్వం...

**మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లకు సిద్ధం..**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**చిలకలూరిపేట జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** పొగాకు రైతుల కష్టాలు తీర్చటానికి ప్రభుత్వం పూనుకోవడం కూటమి ప్రభుత్వం రైతు పక్ష పాత ప్రభుత్వమని మరోసారి స్పష్టమైందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని వివరించారు. ఉత్పత్తి తీసుకునేందుకు కంపెనీలు అనాసక్తి చూపడంతో కూటమి ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకుందని వెల్లడించారు. దీంతో గత కొద్ది రోజులుగా ఆందోళన చెందుతున్న పొగాకు రైతులకు ఉపసమనం లభించిందని పేర్కొన్నారు.

**హఠాత్తుగా జగన్ కు రైతులు గుర్తొచ్చారేమిటో**

గత సీజన్‌లో పొగాకును కిలో రూ.170 వరకు కొనుగోలు చేశారని ఈ ఏడాది ఆరంభంలో రూ.40 నుంచి రూ.120 మేర ధర



లభించినా... తరువాత నాణ్యత పేరుతో రూ.60కి మించి కొనుగోలు చేయడం లేదని రైతులు ఆందోళన బాట పట్టారని బాలాజి పేర్కొన్నారు.గిట్టుబాటు ధర లేకపోవడం... కంపెనీలు సైతం పూర్తిగా కొనుగోళ్లు నిలిపేయడంతో రైతులు రోడ్డెక్కారని, ఈ నేపథ్యంలో సదరు సంస్థల ప్రతినిధులతో ప్రభుత్వం చర్చించినా ఫలితం లేకపోవడంతో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించారని వివరించారు. దీనిలో భాగంగా రూ.300 కోట్లతో 2 కోట్ల కిలోల పొగాకును కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 7 కొనుగోలు కేంద్రాలను ఏపీ మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసిందన్నారు. త్వరలోనే రైతుల వద్ద ఉన్న పొగాకు నిల్వలను కొనుగోలు చేయనున్నారని పేర్కొన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబు కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో పొగాకు రైతుల సమస్య వివరించి, రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి, మార్కెట్‌ను పొగాకు బోర్డు పరిధిలోకి తెచ్చేలా చట్టాన్ని సవరించాలని కోరడం శుభపరిమాణమని తెలిపారు. జగన్ కు అధికారం కోల్పోయాక అనూహ్యంగా పొగాకు రైతాంగంపై ప్రేమ పొంగుకొచ్చిందని, పొదలిలో పార్టీ నేతలతో బల ప్రదర్శన చేసి మహిళలు, పోలీసులపై దాడులకు తెగపడ్డారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.

# యోగా డే నిర్వహణను ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు : ప్రత్తిపాటి



**గతంలో మహానాడు, ఇప్పుడు యోగా డే నిర్వహణలో ప్రజాప్రతినిధులు, ప్రజలతో**

**ప్రత్తిపాటి సమన్వయం బాగుందన్న ముఖ్యమంత్రి 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణను ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని, దానిలో భాగంగా అధికారులకు, తమకు పలు కీలక సూచనలు చేశారని**



**మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.**

**చిలకలూరిపేట జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ముఖ్యమంత్రి, సహచర ప్రజాప్రతినిధులు, అధికారులుతో కలిసి ప్రత్తిపాటి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత విశాఖపార్లమెంట్ ప్రజాప్రతినిధులు, మంత్రులు, అధికారులతో చంద్రబాబు నిర్వహించిన కీలక సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతానికి ముఖ్యమంత్రి చేసిన సూచనలపై స్పందించిన ప్రత్తిపాటి తన అభిప్రాయాలు, ఆలోచనల్ని ఆయనతో పంచుకున్నారు. సమావేశానంతరం ముఖ్యమంత్రితో పాటు ప్రత్తిపాటి బీచ్ రోడ్ కు వెళ్లారు. స్థానిక ఆర్.కే బీచ్ లో 5 లక్షల మందితో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం బ్రహ్మండంగా విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిదని, మోదీ హాజరయ్యే కార్యక్రమంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. అనంతరం బీచ్ రోడ్ పక్కన యోగా దినోత్సవం కోసం చేసిన ఏర్పాట్లను చంద్రబాబుతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. అనంతరం ప్రత్తిపాటి కాసేపు ముఖ్యమంత్రితో మాట్లాడారు. ఈ సందర్భంగా మహానాడు నిర్వహణ, తాజాగా జరగబోయే యోగా డే విజయవంతం కోసం ప్రజాప్రతినిధుల్ని సమన్వయం చేసుకుంటూ ప్రజలతో మమేకం అవతున్న ప్రత్తిపాటిని చంద్రబాబు ప్రత్యేకంగా భుజం తట్టి అభినందించారు. తన నియోజకవర్గ అభివృద్ధి కోసం తగిన సహాయ సహకారాలు కావాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తనను కలిసిన ప్రతిసారి ప్రత్తిపాటి అడుగుతుంటారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.

### వ్యవసాయ శాఖ ఏవోగా

## భాను ప్రియాంక భాద్యతలు స్వీకరణ



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల నూతన వ్యవసాయాధికారిణి గా భాను ప్రియాంక నియమితులైయ్యారు.ఈ మేరకు సోమవారం ఏ ఓ ఇక్కడ మండల వ్యవసాయ కార్యాలయం లో తన భాధ్యతలను స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన డి. ఉమాదేవి విశాఖ బదిలీ పై వెళ్ళగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి బదిలీ పై భాను ప్రియాంక ఇక్కడ నియమితులైనట్టు ఆమె తెలిపారు. మండలంలో ఎంపీపీ, ఎంపీడీఓ మరియు అందరి స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది సహకారంతో మండల పరిధిలో భాధ్యతగా పనిచేస్తానని నూతన ఏ ఓ భాను ప్రియాంక తెలిపారు.

## మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రమణ

**కాట్రేనికోన జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి విళ్ళ రమణ రావు ను నియమించారు ఈయన ద్వారపూడి నుండి కాట్రేనికోన బదిలీ పై వచ్చినారు సోమవారం మత్స్యశాఖ కార్యలయంలో బాధ్యతలు స్వీకరించారు,ఆయన ను వివిధ గ్రామ మత్స్యశాఖ సిబ్బంది కలిసి అభినందించారు తీర ప్రాంత మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేస్తానని రమణ రావు తెలిపారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కి కృషి చేయాలి:మాజీ మంత్రి విడదల రజిని





**చిలకలూరిపేట జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులు పొందిన నాయకులు పార్టీ పటిష్టత కి కృషి చెయ్యాలని మాజీ మంత్రి విడదల రజిని సూచించారు.నేడు చిలకలూరిపేట పట్టణ అధ్యక్షుడుగా షేక్ దరియవలి,రూరల్ మండలం అధ్యక్షుడుగా దేవినేని శంకరరావు, నాదెండ్ల మండలం అధ్యక్షుడుగా మంగు ఏడుకొండలు,యడ్లపాడు మండలం అధ్యక్షుడుగా వడేపల్లి నరసింహా రావుటరాజుఊనియమితులైన సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని ని వారి నివాసంలో కలసి వారు వివిధ హెూదాల్లో నియమించినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకొని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు మరియు జగనన్న హయంలో మనం ప్రజలకి చేసిన మేలు,ప్రజల పట్ల మనం చూపిన ప్రేమ నేడు ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం లో కరువయ్యాయని,మనం చేసిన మంచి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ప్రతి పేదవాడికి మనం చేసిన సంక్షేమం, చేసిన అభివృధి ఎప్పటికీ మర్చిపోరు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు అని తెలిపారు.రాబోయే రోజుల్లో అందరం కష్టపడి పని చేసి జగన్ మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రి చెయ్యడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 61వ సారి రక్తదానం చేసిన పడిహార్ కిరణ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గర్భవతికి అత్యవసరంగా రక్తం అవసరం ఉంటే రక్తం దానం చేసిన పడిహార్ కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎంతమందికి రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఇది 61 వ సారి రక్తదానం చేయడం అన్నారు అవసరం ఉన్నవారికే కాకుండా ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి మండల తాసిల్దార్ గా ప్రకాష్ బాబు

**క్రిష్ణగిరి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** క్రిష్ణగిరి మండల నూతన తాసిల్దార్ గా ఎస్. ప్రకాష్ బాబు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం తహసిల్దార్ గా పనిచేస్తూ బదిలీపై క్రిష్ణగిరికి వచ్చారు. క్రిష్ణగిరి మండల తాసిల్దార్ గా పనిచేసిన చంద్రశేఖర్ గత నెల 31న పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, రైతులకు సంబంధించిన సక్రమమైన భూ సమస్యలు, చౌక దుకాణాల ద్వారా ప్రజలకు అందించే నిత్యవసర వస్తువుల పంపిణీ తదితర అంశాలపై ప్రాధాన్యత ఇస్తానన్నారు. మండల ప్రజలు రెవెన్యూ సమస్యలపై తాసిల్దార్ కార్యాలయంలో తనను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.



## క్రిష్ణగిరి మండల వ్యవసాయ అధికారిగా కె మహేంద్ర



**క్రిష్ణగిరి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** క్రిష్ణగిరి మండల నూతన వ్యవసాయాధికారిగా కే. మహేంద్ర సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం వ్యవసాధికారిగా పనిచేస్తూ బదిలీపై క్రిష్ణగిరికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ఎమ్మిగనూరు మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో వున్న వ్యవసాయ కార్యాలయాలను సందర్శిస్తానన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు సంబంధించిన సబ్సిడీ విత్తనాల పంపిణీ తదితర అంశాలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు రైతులందరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటానన్నారు.

## మల్లన్న ఆలయ పరదిలో మద్యం పట్టివేత..!

**శ్రీశైలం,ఆర్టీసీబస్టాండ్ పార్క,పరిసర ప్రాంతంలో లిక్కర్ బాటిల్స్ స్వాధీనం..!**

**శ్రీశైలం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల క్షేత్రపరిధిలోమద్యంవిక్రయానికి తీసుకుని వచ్చిన 98,లిక్కర్ బాటిల్స్ శ్రీశైలం సిఐ జి ప్రసాదరావు వారి సిబ్బంది సహాయంతో అక్రమ మద్యం కలిగివున్న విక్రయదారులను మోటీ రామ్, బుజ్జి,లను అదుపులోకి తీసుకుని




వారినుండి 98, లిక్కర్ బాటిల్స్,స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి ఆత్మకూరు రిమాండ్ తరలిస్తున్నామని, సీఐ తెలిపారు. అదే విధంగా దేవస్థానం పవిత్రతపై నిఘా పెట్టామని శ్రీశైలంలోని మద్యంతో ప్రవేశిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ జి. వరప్రసాద్ రావు తెలిపారు. ఇందులో పోలీస్ సిబ్బంది, రఘునాథుడు, బాల కృష్ణ,బాలాజీ నాయక్, నారాయణ, నాగవేణి, అమర్నాథరెడ్డి,లాల్స,తదితరులు పాల్గొన్నారు.

### గిరిజనులకు భూమి అటవి

## హక్కు పట్టాలు ఇవ్వాలని సీపీఎం ర్యాలీ,ధర్నా




**గొలుగొండ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** గిరిజనులు,దళితులు సాగు చేస్తున్న అటవీ,ప్రభుత్వ భూములకు హక్కుల పట్టాలు,సాగు హక్కులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గొలుగొండ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ,ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అడిగర్ల రాజు మాట్లాడుతూ గిరిజనులు,దళితులు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న భూములను అధికారులు గుర్తించకపోవడంతో రైతులు తమ హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులకు పట్టాలు,ఇతర ప్రభుత్వ భూముల్లో సాగుచేస్తున్న రైతుల పేరిట సాగు నమోదు చేయాలని ఆయన గొలుగొండ తహసీల్దార్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. తక్షణమే ఈ హక్కులను గుర్తించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి,సీపీఎం మండల కార్యదర్శి టి.రాజుబాబు,ఎం.శివ,బి.గంగరాజు, లక్ష్మణ్‌రావు,జి.శివ,భూషణం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను డాక్టర్ గ్లోరి అందజేత





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలోని ఎంపీపీ స్కూల్ లో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్లను స్కూల్ ప్రధానోపాధ్యాయులు తో కలసి విద్యార్థులకు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం రావటం చాలా సంతోషం అదేవిదంగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యామిత్ర కిట్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ముద్రలతో పాఠ్యపుస్తకాలు, అందమైన యూనిఫామ్ తో పిల్లలు ప్రశాంత వాతావరణంలో విద్యనభ్యసించాలని, పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంది అని, పిల్లలను పాఠశాలలో చేర్పించుటకు ప్రధాన ఉపాధ్యాయురాలు చేస్తున్న కృషి అభినందనీయమని, తల్లిదండ్రులు కూడా మన ఊరు మనబడి అన్న ఉద్దేశంతో పిల్లలను పాఠశాలలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో కూడా నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించడం ఇది మన కూటమి ప్రభుత్వానికి చెల్లుతుంది. విద్య వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మానవ వనరుల శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు ఈ సంవత్సరం ఒకటో తరగతి చేరే పిల్లలు కూడా తల్లికి వందనం పథకం అమలు అవుతుందని ఈ అమౌంట్ వచ్చే నెలలో తల్లుల ఖాతాల్లో జమవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ కుమారి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ కమిటీ కార్యదర్శి చందోలు రవికుమార్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన 25 వైసిపి కుటుంబాలు





**నాతవరం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, మాకిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చెర్లోపాలెం గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. వీరందరికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ బలోపేతమై లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపద వేల రక్తదానంలి ముస్లిం యూత్ సొసైటీ



**యర్రగొండపాలెం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన నల్లబోతుల ఆది లక్ష్మమ్మ అనే మహిళ అనుకుంట దగ్గర జరిగిన ప్రమాదంలో గాయపడి రవీంద్ర ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ %ూ%- నెగటివ్ బ్లడ్ కొరకు ముస్లిం యూత్ సొసైటీ వారిని సంప్రదించగా సొసైటీ అధ్యక్షులు డా" షేక్ ఇస్మాయిల్ వెంటనే స్పందించి మూడమంచు వెంకటేష్ అనే యువకుని చేత రక్తదానం చేయించి ప్రాణదానం చేశారు.సమాజ సేవగా భావించి వెంటనే స్పందించి వచ్చి %ూ%- నెగిటివ్ బ్లడ్ రక్తదానం చేసిన మూడ మంచు వెంకటేష్ నులి డా" షేక్ ఇస్మాయిల్ అభినందించారు మరియు ఇస్మాయిల్ ఆదేశాల మేరకు ముస్లిం యూత్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ షరీఫ్ లిమెమొంటో సర్టిఫికెట్ ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ఆదోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా







**జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడి వర్కర్లు ఆదోని ప్రాజెక్టు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ గ్రౌండ్ నుండి భీమా సర్కిల్ మీదుగా ర్యాలీగా వెళ్లే ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో రమేష్ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్నా గోపాలు మండల అధ్యక్ష కార్యదర్శులు జె. రామాంజనేయులు బి వీరారెడ్డి అంగన్వాడీ వర్కర్లు అధ్యక్ష కార్యదర్శులు పద్మ రేణుక సోమక్క వీరు మాట్లాడుతూ. అంగన్వాడి వర్కర్స్ ను ఆ నైన్లో ప్రభుత్వ ఉద్యోగులు అని చూపడం వలన మాకు ఎటువంటి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమ లు కావడం లేదు.గత ప్రభుత్వ కా లంలో ఒక్క సంక్షేమ పథకం కూ డా మాకు అమలు కాలేదు.ఈ విషయంపై గత ప్రభుత్వ హాయం లో అనేక సంద ర్భాల్లో ప్రభుత్వా నికి విన్నవించుకున్నా పట్టించుకో లేదు. చివరికి 42 రోజుల సమ్మె సందర్భంగా మీకు ప్రభుత్వ సంక్షే మ పథకాలు అమలు అయ్యేట ట్లు చేస్తామని చెప్పడం జరిగింది. దానిని జీవో రూపంలో ఇవ్వకపోవ డం వలన ఆ తర్వాత వచ్చిన మీ ప్ర భుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథ కాలు మనకి వర్తించడం లేదు.మరియు నెలకు రూ.1200 0/- ల లోపు ఆదాయం ఉన్నవా రందరికీ ఈ పథకాలు వర్తిస్తాయని చెప్పడం జరిగింది. కానీ మాకు నెలకు రూ.11,500/-(అన్ని కలు పుకుని)ల గౌరవ వేతనం ఇస్తు న్నారు. ఈ రకంగా కూడా మేము ఈ పథకాలకు అర్హులం.అందువ లన మాపై దయ వుంచి ప్రభుత్వ పథకాలు మాకు వర్తించే టట్లు తక్ష ణం తల్లికి వందనం అమలు అ య్యేటట్లు చూడగలరని విన్నవిం చు కుంటున్నాము. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు అందరూ పాల్గొన్నారు.

## పశు వైద్యాధికారిణిగా గాయత్రి బాధ్యతలు స్వీకరణ



**వేపాడ, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** వేపాడ మండల పశువైద్యాధికారిణిగా కోరాడ గాయత్రి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇప్పటివరకు లక్కవరపుకోట పశు వైద్యశాలలో పనిచేస్తూ వేపాడ పశు వైద్యశాలకు బదిలీపై వచ్చారు.

## ఈ నెల 18న పొగాకు రైతులతో ముఖాముఖి




**యర్రగొండపాలెం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో ఈ నెల 18న పొగాకు రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. పొగాకు రైతులు పడుతున్న ఇబ్బందులు, నల్లబర్లీ పొగాకు కు గిట్టుబాటు ధర లేక, కొనేవారు లేక పొగాకు రైతుల ఇళ్ల వద్దనే నిల్వ ఉన్నందున ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి ఈ కార్యక్రమం జరుగుతుంది. కావున యర్రగొండపాలెం పరిసర ప్రాంత పొగాకు రైతులు ఈనెల 18వ తేదీన ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయం దగ్గరకు రావలసినదిగా కోరుతున్నాము. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ నాయకులు వెంకట శివయ్య, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## షాట్స్ సంస్థ కృషితో ఓ పిల్ల వాడికి బంగారు భవిష్యత్ కి శ్రీకారం



**యర్రగొండపాలెం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వేగవాడి కోటయ్య కాలనీకి చెందిన కోటేశ్వరరావు అనే బాలుడు చిన్నతనంలోనే బాలకార్మికవిగా పని చేస్తూ కొనసాగిస్తున్నారు. అతని తల్లిదండ్రులు శ్రీను, రమణమ్మ దంపతులు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్న కుటుంబానికి చెందినవారు. ఈ విషయం తెలుసుకున్న షాట్స్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రావి సునీల్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ ఏపిఎం ముందా మరియబాబు వెంటనే స్పందించారు. మంద మరియబాబు ఆ బాలుడి కటుంబాన్ని కలిసిన అనంతరం వారితో కౌన్సిలింగ్ నిర్వహించారు. విద్య అవసరాన్ని వివరించారు. మోడివేషన్ కలిగించిన తర్వాత యార్రగొండపాలెంలోని గురుకుల పాఠశాలలో ఏడవ తరగతిలో చేర్పించారు. ఈ విషయంలో ఎంఈఓలు ఆంజనేయులు మల్లు నాయకులు ముఖ్య పాత్ర పోషించారు. వారి సూచనలు, సలహాలు, సహకారంతో కోటేశ్వరరావు చదువుకునేందుకు, గురుకుల పాఠశాలకు చేరాడు. ఈ సందర్భంగా ముందా మరియబాబు మాట్లాడుతూ చిన్న పిల్లలతో పనిచేయించటం చైల్డ్ లేబర్ చట్టం ప్రకారం నేరం. అందుకే ప్రతి ఒక్కడు దీన్ని గమనించి, పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేయాలి అన్నారు. చైల్డ్ లేబరక్కు పాల్పడిన యజమానులపై చట్టపరంగా శిక్షలు విధించబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ సంఘటన స్థానికంగా మంచి చైతన్యాన్ని కలిగించింది. బాలల హక్కులను కాపాడేందుకు ఇలాంటి చర్యలు మరింతగా అవసరమని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .

**సూర్యాపేట, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** ప్రజాభవన్, హైదరాబాద్ అలాగే సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మూడు రోజులలో పరిష్కారం చూపాలని, తదుపరి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 102 దరఖాస్తులు వచ్చాయని వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి . రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భార్యను వేధించి ఆమె మరణానికి కారణమైన కేసులో భర్తకు 7 సం. ల జైలు శిక్ష, 5 వేల రూపాయల జరిమానా

నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దేవునిపల్లికి చెందిన గొల్ల లక్ష్మి తన కూతురు గొల్ల భార్గవికి పెళ్లి సంబంధాలు చూస్తున్న విషయంలో పెద్ద పోతంగల్ గ్రామం, గాంధారి మండలానికి చెందిన ముక్కార శ్రీనివాస్ తండ్రి సాయిలు, 25 సం. లు అను అతను తాను భార్గవి ఇద్దరూ గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నామని తానే పెళ్లి చేసుకుంటానని చెప్పి గొడవలు చేసేవాడు ఇట్టి విషయంలో పెద్ద మనుషులతో మాట్లాడి అందరి సమక్షంలో సాంప్రదాయాల ప్రకారం తేది 31.7.22 నాడు పెళ్లి చేశాము. పెళ్లి తర్వాత కొంతకాలం తన కూతురుతో శ్రీనివాస్ బాగానే ఉన్నాడని తర్వాత శ్రీనివాస్ అతని తల్లి ముక్కార లక్ష్మి, 45 సం. లు ఇద్దరు కలిసి కూతురు పై లేని పోనీ అనుమానాలు పెట్టుకొని మరియు అదనపు కట్నం తీసుకురావాల్సిందని శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేసే వారు. ఇట్టి విషయంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు పలుమార్లు నిర్వహించి పంపించాము కానీ వారిలో ఎలాంటి మార్పు లేదు. తల్లిగారింటి వద్దనే ఉండగా ఒక కుమారుడు జన్మించాడు. అప్పుడు కూడా భర్త శ్రీనివాస్ అతని తల్లి చూడడానికి కూడా రాలేదు మళ్లీ పంచాయతీ నిర్వహించి పంపించాము. అయినను కూడా భర్త శ్రీనివాస్ అత్త లక్ష్మి వేధింపులు భరించలేక చివరికి ఏదో విషం త్రాగి ఇంట్లో పడిపోయింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా కొద్ది రోజుల చికిత్స తర్వాత భార్గవి మరణించింది. ఇట్టి విషయంలో దేవనపల్లి పోలీస్ స్టేషన్ నందు తేది 22.9.23 నాడు ఫిర్యాదు చేయగా భర్త శ్రీనివాస్ మరియు అత్త లక్ష్మి పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. విచారణలో భాగముగా సాక్షులు, మరియు డాక్టర్ గారి రిపోర్టులు మరియు మిగితా అన్నిరకాల సాక్షాలను సేకరించి నింధితులు అగు భర్త ముక్కార శ్రీనివాస్ తండ్రి సాయిలు, 25 సం.లు మరియు అత్త ముక్కార లక్ష్మి, 45 సం.లు వారిని అరెస్టు చేసి కోర్ట్ యందు చార్జ్ షీట్ సమర్పించగా కోర్ట్ వారు సాక్షులను విచారించి, ఆధారాలను పరిశీలించి కామారెడ్డి జిల్లా సెషన్స్ కోర్ట్ జిల్లా న్యాయమూర్తి విఆర్ఆర్. వరప్రసాద్ చివరగా నింధుతుడు ముక్కార శ్రీనివాస్ పై నేరం ఋజువు అయ్యింది అని 7 సం. ల కఠిన కారాగార శిక్ష మరియు 5 వేల రూపాయల జరిమానా విధించినారు. సరియగు పద్దతి లో పరిశోధన చేసిన అధికారి అప్పటి కామారెడ్డి డిఎస్పీ ఆర్ ప్రకాష్ , జి.రాజు, దేవనపల్లి యస్ఐ, కేసును పర్యవేక్షించిన ప్రస్తుత సిఐ రామన్ పోలీసు తరపున వాదనలు వినిపించిన పిపి రాజగోపాల్ గౌడ్, కోర్ట్ కానిస్టేబుల్స్ దేవిచంద్, కోర్టు లైసనింగ్ అధికారి రాజయ్య- యస్ఐ రమేశ్వర్ రెడ్డి ఎయస్ఐ గార్లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.



## ఉగ్రరూపం దాలుస్తున్న మోర్తాడ్ ఘటన

కదం తొక్కిన మోర్తాడ్ గ్రామస్తులు..

-రొయ్యల సురేష్ కు మద్దతుగా..

-పోలీసులు హెచ్చరించిన వెనక్కి తగ్గని గ్రామస్తులు..

-రోడ్డుపై బైఠాయించి నిరసన..

-సిఐ సత్యనారాయణ హామీతో శాంతించిన గ్రామస్తులు..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో జరిగిన ఘటన రోజు రోజుకు ఉగ్రరూపం దాలుస్తుంది. గ్రామస్తులు ర్యాలీలు, ధర్నాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించిన రొయ్యల సురేష్ కు మద్దతుగా గురువారం వందలాదిమంది తరలివచ్చి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సురేష్ పై ఎంతమంది దాడి చేశారు అందరిపై కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. సుమారు గంటపాటు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. 48 గంటల్లో సురేష్ పై దాడి చేసిన వారిని గుర్తించి అందరిపై కేసులు నమోదు చేస్తామని, కార్డెన్ సెర్చ్ లు నిర్వహించి ముస్లిం రోహింగ్యాలను కనిపెడతామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు, అలాగే మసీదు ప్రాంతంలో రాత్రి 10:30 గంటలకు అన్ని దుకాణ సముదాయాలను మూసివేస్తామని సిఐ సత్యనారాయణ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

## గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలిసిన బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు హైదరాబాద్ సోమాజిగూడ లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో చోటుదక్కి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మైనింగ్ శాఖ మంత్రివర్యులుగా నియామకమైన సందర్భంగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి శాల్వ తో సన్మానం చేసి ఫోటో ఫ్రేమ్ ని జ్ఞాపకగా ఇచ్చారు అనంతరం మాట్లాడుతూ ఒక దళిత నాయకుడికి సముచిత స్థానం కల్పించిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడుఅధ్యక్షులు జి చెన్నయ్య, కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి, కలసి బాన్స్ వాడ డివిజన్ అంబేద్కర్ సంగం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు బోర్లం మాలమహానాడు అధ్యక్షులు డాక్టర్ బేగరి సాయిలు సంఘ సభ్యులు మన్నె సురేష్ బోర్లం మాలమహానాడు క్యాషియర్ పోతురాజు సాయిలు ఆధ్వర్యంలో బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎల్ ఎస్ బేకరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

బాధితురాలు భర్త వజ్రపు నరసింహా



**సూర్యాపేట, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని డిమార్ట్ పక్కన ఎల్ ఎస్ బేకరీలో ఆదివారం సాయంత్రం తమ కూతురు జన్మదినం సందర్భంగా భార్యతో కలిసి ఎల్ఎస్ బేకరీలో కేక్ కొనుగోలు చేశానని కేక్ కట్ చేసి కేక్ తిన్న అనంతరం వాంతులు విరోచనాలు అయ్యాయని అస్వస్థకు గురి కావడంతో వెంటనే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి తరలించానని ఈ విషయాన్ని ఎల్ ఎస్ బేకరీ నిర్వాకుల దృష్టికి తీసుకెళ్ళగా ఎలాంటి స్పందనలేదని ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ పోలీస్, అధికారులు స్పందించి బాధ్యులైన బేకరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రం సీతారాం పురానికి చెందిన బాధితురాలు భర్త వజ్రపు నరసింహ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భార్య గర్భవతి కావడంతో ప్రసవం అనంతరం పుట్టబోయే బిడ్డకు, తల్లికి గాని ఏదైనా హాని జరిగితే బేకరీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పట్టణంలోని బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పరిశుభ్రమైన ఆహార పదార్థాలు విక్రయించేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు.

## మంత్రి శ్రీహరికి రాష్ట్ర సగర సంఘం సత్కారం

కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన శేఖర్ సగర.



**హైదరాబాద్, జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, క్రీడలు, మత్స్యకార, యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ సగర సంఘం మంత్రికి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసింది. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సగరలు మంత్రిని తన ఛాంబర్ లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ బీసీల పక్షపాతిగా ఉన్న ముదిరాజు బిడ్డ డాక్టర్ వాకిటి శ్రీహరికి క్యాబినెట్ లో స్థానం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో మెజారిటీగా ఉన్న బీసీల కోసం మరో ముగ్గురికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణ పనులని పరిశీలించిన భీంగల్ ఎంపీడీవో





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సంతోష్ కుమార్ భీంగల్ మండల్ బాబా నగర్ మరియు బాబాపూర్ నర్సరీలను సందర్శించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు ప్రారంభమైన కావున మొక్కలు సిద్ధం చేసుకుని ప్లాంటేషన్ కు సిద్ధంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినారు ఈ కార్యక్రమంలో ఏపీఓ జీ నర్సయ్య సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు బాబా పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన ఎంపీడీవో లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణం పనులు తొందరగా చేపట్టాలని చెప్పడం జరిగింది వర్షాకాలం ఉన్నది కాబట్టి నిర్మాణ పనులు తొందరగా చేపట్టాలని ఎంపీడీవో లబ్ధిదారులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సభ్యులు సైతం గ్రామపంచాయతీ సెక్రెటరీ లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు

## చలో కలెక్టరేట్





**బెల్లంపల్లి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఆటో స్టాండ్ స్థలాల విషయంలో బెల్లంపల్లి ఆటో వర్కర్స్ యూనియన్ సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్బందా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రాంకుమార్ మాట్లాడుతూ... గత 25 సంవత్సరాల నుండి బజార్ ఏరియాలోని ఉన్న స్థలాన్ని బాగుచేస్కొని ఆటో స్టాండ్ లకే వాడుకుంటున్నామని,ఇటీవల ఇట్టి స్థలాన్ని కొంతమంది వ్యక్తులు అన్నదానా కార్యక్రమాలకు ఆర్డీఓ కేటాయించారాని ఈ మధ్యనే ఆర్డీఓ వచ్చి సర్వే చేసారన్నారు.మేము కొన్ని సంవత్సరాల నుండి ఆటోలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నమన్నారు.బెల్లంపల్లిలో కొన్ని వందల ఎకరాల భూములున్నయని,అట్టి భూములను స్వచ్ఛంద సేవ సంస్థలకు ఇవ్వచ్చని,ఆ సేవ సంస్థలకు మేము వ్యతిరేకులం కాదని,మేము ఆటోలు తిప్పడం కూడా సేవే అని ప్రభుత్వం మర్చిపోవద్దన్నారు.ఇప్పటికైనా రెవెన్యూ,ఆర్డీఓ,కలెక్టర్,అందరు పునరాలోచన చేయాలనీ,ఏదైతే మా ఆటోస్టాండ్ కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జానుండి తొలగించి మళ్ళీ మాకు బెల్లంపల్లి ఆటో యూనియన్ పేరుమీద రిజిస్టేషన్ చేసి ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. అదేవిదంగా బెల్లంపల్లి ఇట్టి ఆటో స్టాండ్ కబ్జా విషయం లో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు,వినతిపత్రం,ఇవ్వనున్నట్టు, వెల్లడించారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ లో మహా లక్ష్మి పథకం తీసుకవచ్చి ఎందరో ఆటో డ్రైవర్లను రోడ్డున పడేసిందన్నారు.పప్రభుత్వం ఆటో కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఆటోస్టాండ్ ఇప్పించే విదంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో ఓనర్లు,ఆటో డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి

మంగళవారం 17-06-2025

# రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధి తో ప్రజలకు సేవలు అందించాలి










అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి అర్థమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్ లు ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు రూరల్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధి తో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం నందవరం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ రూమ్, రికార్డు రూములను పరిశీలించారు. నందవరం మండలంలో రీ సర్వే కింద ఎన్ని గ్రామాలు పూర్తయ్యాయని కలెక్టర్ తహసిల్దార్ ఆరా తీశారు.. 13 గ్రామాలు పూర్తయ్యాయని, మరో నాలుగు గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. రీ సర్వే లో పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు..మ్యూటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు ఫారం 8 ద్వారా ఆ సర్వే నంబర్లు ఉన్న రైతులందరికీ నోటీసులు అందజేసి, విచారణ చేసి, పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మ్యుటేషన్, రీ సర్వే ప్రక్రియలో నోటీసులు ఇవ్వడంతో పాటు, ఆ నోటీసులను అందించినట్లు రుజువులు ఉంచుకోవడం చాలా ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. శాశ్వత కుల ధృవీకరణ పత్రం మంజూరు చేయడం ద్వారా ప్రతిసారి అర్జీ దారులు కార్యాలయం చుట్టూ తిరిగే అవసరం ఉండదు కాబట్టి శాశ్వత కుల ధృవీకరణ పత్రం జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఆదాయ ధ్రువీకరణ పత్రం అర్జీ దారులకు త్వరగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలన్నారు... ఈరోజు నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) ఎన్ని అర్జీలు వచ్చాయని కలెక్టర్ తహసీల్దార్ ని అడిగి తెలుసుకున్నారు..అర్జీ దారుల సమస్యలను సకాలంలో పరిష్కరించి అర్థమయ్యే రీతిలో ఎండార్స్‌మెంట్ లు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు..వ్యక్తిగతంగా మాట్లాడి, అర్జీ దారులు సంతృప్తి పొందేలా సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గారి వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నందవరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

# అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి







జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు....పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 4, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి , విద్య శాఖ, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్, డిఆర్డిఏ పిడి, ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17 న కర్నూలు నగరంలో పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమం నిర్వహణ థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 న కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు వారి సిబ్బంది కూడా హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ను ఆదేశించారు. జూన్ 21 వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైజాగ్ లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు..రాష్ట్రంలో జూన్ 21 వ తేదీన యోగా కార్యక్రమంలో 2 కోట్ల మంది ప్రజలు పాల్గొననున్నారని, ఇందులో భాగంగా కర్నూలు జిల్లా నుండి దాదాపు 11 లక్షల మంది పాల్గొనేలా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు..ఈ సందర్భంగా జిల్లా అంతటా అన్ని వేదికల్లో ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మండలాల్లో యోగా కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓ లను ఆదేశించారు..మండల స్పెషల్ అధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లి సంబంధిత సిబ్బందితో సమీక్ష నిర్వహించుకుని గుర్తించిన వెన్యూ ప్రదేశాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. యోగా కు సంబంధించి నిర్వహించిన వివిధ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా చేయండి - శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందండి

టేక్కె మార్కెట్ యార్డు ప్రాంగణంలో 5200 మందిచే యోగాభ్యాసనాలు

రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్













**నంద్యాల అర్బన్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలను ఆచరించి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిధిగా పాల్గొని యోగాసనాలు వేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తదితరులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండుగ వాతావరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో దాదాపు 5200 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించడం, ఏకాగ్రతను పెంచడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. అమరావతి రాజధాని శంకుస్థాపనకు ప్రధానమంత్రి వచ్చిన సందర్భంలో జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వయసు సహకరించకపోయిన ఆరోగ్యం కోసం తాను ప్రతిరోజు నడకతో పాటు స్కిప్పింగ్ చేసే అలవాటు వుండేదన్నారు. కడుపునిండా తిని యోగా చేస్తే ఏం ప్రయోజనం వుండదని, శ్రద్ధ ఆసక్తిని ఉంటేనే యోగా చేయగలుగుతామన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవన శైలిలో యోగాను నిత్యం అలవరచుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు అన్ని గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 7.6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు నమోదు అయ్యారని ఎందుకోసం ప్రతి గ్రామ, వార్డు అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం చేపట్టేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. యోగా చేయడం వల్ల కుటుంబాన్ని కార్యాలయాన్ని సమతుల్యం చేస్తూ ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా పనిచేసేందుకు ఉపకరిస్తుందన్నారు. ప్రస్తుతం చేసిన యోగ ప్రోటోకాల్ ప్రతినిత్యం ఆచరించాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ప్రభుత్వం నెలరోజుల పాటు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని... ఈ మేరకు ఉద్యోగులందరూ నిత్యము యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడానికి సహకరించిన హెల్త్ ఆయుష్ శాఖలను, రామచంద్ర మిషన్ సభ్యులు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ అందరితో కలిసి యోగా చేయడం వల్ల మానసిక ఉత్తేజితంగా ఉందని.. ప్రతినిత్యం అలవరచుకుంటే శరీరారోగ్యం బాగుంటుందన్నారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 5 కోట్ల మందిచే యోగభ్యాసనాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పలు పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలూం గుహలలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా అహోబిలం, పచ్చర్లలో కూడా యోగ కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. యోగ అనేది మానవ జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. జిల్లాలో యోగ పట్ల ఆసక్తి ఉండి నమోదు చేసుకున్న 7.60 లక్షల మందికి 380 మాస్టర్ ట్రైనర్స్, 4900 ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్ట్రాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

నిర్దేశించిన లక్ష్యాల మేరకు

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

వర్మీ కంపోస్ట్ ను రైతులు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించండి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

నిర్దేశించిన లక్ష్యాల మేరకు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..

**కర్నూలు ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి) :** సోమవారం మధ్యాహ్నం నందవరం మండల కేంద్రములోని ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలం లో జరిగే అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం పాండ్స్ నిర్దేశించిన లక్ష్యం 194 కాగా ఇందులో 54 మాత్రమే పూర్తి అయ్యాయని, త్వరితగతిన వీటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేయాలని, పొరపాట్లు జరుగకుండా, వేతనదారులకు విరివిగా పనులు కల్పించాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు..తాగునీటి సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నీటి సమస్య తక్కువే అని మార్చి 15 వ తేది నాటికి చెరువులను, ట్యాంక్ లను పూర్తిగా నింపడం ద్వారా తాగునీటి సమస్యలు అంతగా లేవన్నారు.. అయినప్పటికీ ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని, సచివాలయ సిబ్బందికి ఈ అంశంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. క్లాప్ మిత్రాలకు పెండింగ్ లో లేకుండా వేతనాలు చెల్లిస్తున్నారా అని కలెక్టర్ ఎంపిడిఓ, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... చెత్త సంపద తయారీ కేంద్రాల వల్ల గ్రామం శుభ్రంగా ఉండటమే కాకుండా వాటి ద్వారా తయారు చేసిన వర్మీ కంపోస్ట్ ను అమ్మడం ద్వారా పంచాయతీలకు నిధులు కూడా వస్తాయన్నారు..చెత్త సంపద తయారీ కేంద్రాల ద్వారా వచ్చే వర్మీ కంపోస్ట్ ను రైతులు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. కలెక్టర్ గారి వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నందవరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

తలసేమియాతో బాధపడుతున్న

# చిన్నారులకు ఉచిత రక్తం అందిస్తాం

హెూల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ అందుబాటులో ఉన్నాయి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు జిల్లాలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో నమోదు చేసుకుంటే ఉచితంగా రక్తం అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కెసి కెనాల్ కార్యనిర్వహక ఇంజనీర్ కార్యాలయ ఆవరణంలో ఉన్న రక్త నిల్వ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ బాబు, కోఆర్డినేటర్ అబ్దుల్ సమీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు జిల్లాలో ఏర్పాటు చేసిన రక్త నిల్వ కేంద్రంలో నమోదు చేసుకుంటే ఉచితంగా రక్తం అందజేయడం జరుగుతోందన్నారు. అదే విధంగా రక్త నిల్వ కేంద్రంలో హెూల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ విడివిడిగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 14న ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని రక్తనిధి నిల్వ కేంద్రంలో హెూల్ బ్లడ్ మరియు ప్యాకెడ్ సెల్స్ అందుబాటులో వుంచామన్నారు. అత్యవసరమైన వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రక్త నిల్వ కేంద్రంలో ఉన్న ఫ్రీజర్, ఇంక్యుబేటర్, హాట్ ఎయిర్ ఓవెన్ పరికరాల పనితీరును కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకొని వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా చూడాలన్నారు. అదే విధంగా రక్త నిల్వ కేంద్రంలో ప్రథమ చికిత్సలకు సంబంధించి కూడా అవసరం మేరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులను కలెక్టర్ సూచించారు. అనంతరం ఆవరణంలో నీడను ఇచ్చే మొక్కలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు రక్త నిల్వ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల కలెక్టరేట్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం స్టాప్ డయేరియా పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల నీరు కలుషితం కాకుండా మున్సిపల్ కమీషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈఓఆర్డిలు చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల్లో ఎక్కడైతే చెత్త చెదారం ఎక్కువ ఉంటుందో వాటిని ఆశా, ఎఎన్ఎం వెక్టార్ యాప్ లో ఫోటో తీసి అప్లోడ్ చేయడం జరుగుతుందని, వాటిని పంచాయతీ సెక్రటరీ పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. అదే విధంగా వాటర్ అండ్ శానిటేషన్ యాప్ లో కూడా హెచ్2ఎస్ పరీక్షలు నిర్వహించి ఎక్కడా నీటి కలుషితం జరగకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. అదే విధంగా పిఆర్ వన్ యాప్ లో సరైన డేటా నమోదు చేయాలన్నారు.

# "తల్లికి వందనం" కింద ఈనెల 25వ తేదీ వరకు సచివాలయాలలో అభ్యంతరాలు/ఫిర్యాదుల స్వీకరణ

ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకం అమలు

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల రూరల్ జూన్ 16 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమ అనంతరం తల్లికి వందనం కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడిన వారి అభ్యంతరాలు/ఫిర్యాదులను ఈ నెల 25వ తేదీలోగా తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే కొంత మంది తల్లులకు అందుకు సంబంధించిన నగదు జమ కాలేదని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. సదరు దరఖాస్తులను రాష్ట్ర స్థాయిలో 26, 27 తేదీలలో పరిశీలించి అందుకు సంబంధించిన నగదు జూలై 5వ తేదిలోగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయని... స్పెషల్ అధికారులు సంబంధిత పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ఉన్న మౌలిక సదుపాయాలను గుర్తించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఉన్న వసతులకు సంబంధించిన ఫోటోలను తీసి పంపాలని కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీఓ, తాసిల్దార్లను ఆదేశించారు.

## ఉద్యోగం కావాలంటే 14 రౌండ్లు క్లియర్ చేయాల్సిందే.. వైరల్ అయిన మహిళా ఉద్యోగి పోస్ట్



ఉద్యోగం అనేది ప్రతి ఒక్కరికీ ఓ ఎమోషన్. కష్టపడి చదివి మంచి జీతంతో కూడిన ఉద్యోగం సంపాదించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే కలల ఉద్యోగం పొందాలంటే 14 రౌండ్లు ఇంటర్వ్యూలో క్లియర్ చేశానని ఓ మహిళా ఉద్యోగి ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్ వైరల్ అయ్యింది. కొందరు ఆమెకు మద్దతుగా నిలుస్తుంటే మరికొందరు మాత్రం అన్ని రౌండ్ల ఇంటర్వ్యూ ఏ కంపెనీ చేయదని వాదిస్తున్నారు. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడం అనేది ఓ పరుగు పందెంలా ఉంటుంది. ఎందుకంటే కంపెనీలు ఇంటర్వ్యూ రౌండ్ల పేరుతో అనేక అడ్డంకులను సృష్టిస్తాయి. రిక్రూటర్లు తరచుగా ఇంటర్వ్యూలను నిర్వహించడానికి వారి సొంత మార్గాన్ని కనుగొంటారుబీ లెక్కలేనన్ని ప్రశ్నలతో ఇంటర్వ్యూకు వచ్చిన వారిని విసిగిస్తూ ఉంటారు. ఒక మహిళ తన "కలల" ఉద్యోగాన్ని పొందే ముందు 14 రౌండ్ల ఇంటర్వ్యూలను క్లియర్ చేసినట్లు ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన తర్వాత ఇంటర్నెట్‌లో ఓ కొత్త చర్చ మొదలైంది. అయితే ఈ పోస్ట్ వైరల్ అవ్వడంతో సదరు ఉద్యోగి ఈ పోస్ట్‌ను డిలీట్ చేసింది. ఆ మహిళ విప్రో క్యాంపస్‌లో తన కొత్త కంపెనీలో గర్వంగా పోజులిచ్చిన ఫోటోలను షేర్ చేసింది. కంపెనీ భవనం, దాని ప్రాంగణంలో సెల్ఫీలతో పాటు తన కొత్త ఉద్యోగానికి రుజువుగా అందిస్తూ తన ఆఫీస్ ఐడి కార్డ్ చిత్రాన్ని కూడా షేర్ చేసింది. ఒక ఫోటోలో ఆమె పెద్ద విప్రో లోగో ముందు నిలబడింది. ఇంటర్వ్యూలో 14 రౌండ్లు క్లియర్ చేసిన తర్వాత చివరకు నేను 'విప్రో'లో 'డెవలపర్' పాత్రకు ఎంపికయ్యాను. ఇప్పుడు నేను నా సొంత కాళ్లపై నిలబడతాను. కలలు అంటే మీరు నిద్రలో చూసేవి కావు. కలలు అంటే మిమ్మల్ని నిద్రపోనివ్వవు అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. అయితే 14 రౌండ్ల ఇంటర్వ్యూల గురించిన ప్రత్యేక అంశం ట్రోలింగ్‌కు కారణమైంది. చాలామంది ఆమె వాదనలను కూడా వ్యతిరేకించారు. మాజీ విప్రో ఉద్యోగి ఒకరు గరిష్టంగా విప్రో ఉద్యోగానికి 4 నుంచి 5 రౌండ్ల ఇంటర్వ్యూలు ఉంటాయని స్పష్టం చేయగా.. విప్రో హెచ్‌ఆర్‌గా పని చేసిన మరొకరు "విప్రోలో 14 రౌండ్లు? హెచ్‌ఆర్ డిస్కషన్ రౌండ్‌తో సహా గరిష్టంగా నాలుగు రౌండ్లు ఉన్నాయి" పేర్కొన్నారు. మరికొందరు కూడా గరిష్టంగా 4%-%5 రౌండ్ల ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు. డెవలపర్ ఉద్యోగం కోసం ఏకంగా 14 రౌండ్ల ఇంటర్వ్యూలా అని కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే విప్రో డెవలపర్ తన వాదనలపై ఉన్న గందరగోళాన్ని ఇంకా స్పష్టంగా చెప్పలేదు. అయితే సదరు ఉద్యోగి గతంలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో ఉద్యోగం చేసి బెంగళూరులో స్థిరపడ్డారు.

## తిరువనంతపురంలో యూకే ఫైటర్ జెట్ అత్యవసర ల్యాండింగ్.. ఎందుకంటే..



ఇదిలా ఉండగా, అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన 19 మందిని గుర్తించారు. వారిని పరీక్ష ద్వారా వారిని గుర్తించారు. నమూనా పరీక్ష ఇంకా కొనసాగుతుంది. గుర్తించిన వ్యక్తులు గుజరాత్, మధ్యప్రదేశ్, జస్థాన్ కు చెందినవారు. తిరువనంతపురం విమానాశ్రయంలో బ్రిటిష్ యుద్ధ విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. 100 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న యుద్ధ నౌక నుండి బయలుదేరిన 35 విమానం తిరువనంతపురంలో ల్యాండ్ అయినట్లు సమాచారం. ఈ సంఘటన నిన్న రాత్రి జరిగింది. సముద్రం అల్లకల్లోలంగా ఉండటం వల్ల విమానం విమానాశ్రయానికి తిరిగి రాలేకపోయింది. ఆ తర్వాత అది తిరువనంతపురం విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఇంధనం తక్కువగా ఉండటం నిన్న రాత్రి 9.30 గంటల ప్రాంతంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానంలో ఒకే ఒక్క పైలట్ ఉన్నట్టు సమాచారం. భారత సైన్యం అనుమతి పొందిన తర్వాత విమానానికి ఇంధనం నింపుతారు. వైమానిక దళం కూడా తనిఖీ చేస్తుంది. రక్షణ శాఖ విధివిధానాలు పూర్తి చేసిన తర్వాత విమానం వెళ్లేందుకు అనుమతి ఇస్తారు. ప్రస్తుతం విమానం డొమెస్టిక్ బేలో ఉందని తెలుస్తోంది.

**19 మందిని గుర్తించారు.**

ఇదిలా ఉండగా, అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన 19 మందిని గుర్తించారు. వారిని పరీక్ష ద్వారా వారిని గుర్తించారు. నమూనా పరీక్ష ఇంకా కొనసాగుతుంది. గుర్తించిన వ్యక్తులు గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌కు చెందినవారు. కొంతమంది విదేశీయులను కూడా గుర్తించారు. గుర్తించిన మృతదేహాలను వారి బంధువులకు అప్పగిస్తారు. గుజరాత్‌కు చెందిన పూర్ణిమ పటేల్ మృతదేహాన్ని ఆమె బంధువులకు అప్పగించారు. ఆమె మృతదేహాన్ని దహనం చేశారు. తన కొడుకును కలవడానికి లండన్‌కు బయలుదేరుతుండగా పూర్ణిమ ప్రమాదంలో చిక్కుకుంది.

## రెగ్యులర్ ఈఓ గా లక్ష్మీ నాథ్




**వెల్దుర్తి జూన్ 16 (అఖండ భూమి) :** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ రెగ్యులర్ ఈ ఒగా కే లక్ష్మీ నాథ్ ను నియమించినట్లు జిల్లా ఉన్నతాధికారులు తెలిపారు. ఈ మేరకు సోమవారం బాధితులు స్వీకరించారు. ఇన్చార్జి కార్యదర్శిగా గురు స్వామి విధులు నిర్వహించారు. అయితే గతంలో వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు విధులు నిర్వహించారు. అయితే ఆయనకు ప్రమోషన్ రావడంతో జిల్లా ఉన్నతాధికారులు నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు. అనంతరం తిరిగి వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ ఈవోగా బాధితులు స్వీకరించినట్లు తెలిపారు

# స్వల్పంగా దిగి వచ్చిన పసిడి, వెండి ధరలు.. నేడు తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే..





భారతీయులకు బంగారానికి అవినావభావ సంబంధం ఉంది. బంగారం నగలు అలంకారానికి మాత్రమే కాదు.. ఆర్థిక భరోసాగా కూడా భావిస్తారు. అందుకనే ప్రతి ఒక్కరూ ఏ చిన్న సందర్భం వచ్చినా శక్తి కొలదీ బంగారం, వెండి వంటి లోహాలను కొనుగోలు చేయడనికి ఆసక్తిని చూపిస్తారు. గత కొంత కాలంగా పసిడి, వెండి లోహాలను మంచి పెట్టుబడిగా భావిస్తున్నారు. దీంతో ఈ లోహాలకు భారీ డిమాండ్ నెలకొంది. అయితే గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరలు చుక్కలను తాకుతూ దుసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (జూన్ 16వ తేదీ) సోమవారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. భారతీయుల జీవితంలో బంగారం, వెండి లోహాలు కాదు.. అవి కష్ట సమయంలో ఆదుకునే ఆర్థిక భద్రత.. దీంతో పండగలు, పర్వదినాలు, శుభ సందర్భాల్లో ఏ సమయం, ఏ సందర్భంలోనైనా పసిడిని కొనుగోలు చేస్తారు. అందుకనే అంతర్జాతీయంగా ధరలు పెరిగినా.. దేశీయంగా పసిడి ధర ఆల్ టైం హైకి చేరుకున్నా.. బంగారానికి ఉన్న డిమాండ్ ఎప్పుడూ తగ్గదు. అయితే ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. ఎందుకంటే బంగారం ధరలు చుక్కలను తాకుతూ పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వంటి పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరలు ఆకాశానికి చేరుకున్నాయి. దీని వల్ల సహజంగానే బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత వారం దేశీయంగా బంగారం ధరలు భారీగా పెరుగుతూ.. లక్షకు పైగా చేరుకున్నాయి. ఇప్పటికే గరిష్ట స్థాయికి పసిడి, వెండి ధరలు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో సోమవారం (జూన్ 14వ తేదీ) ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. గత నాలుగు రోజుల్లో ఏకంగా రూ. 3750 పెరిగిన బంగారం ధర నేడు స్వల్పంగా తగ్గింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం 22 క్యారెట్ల పుత్తడి ధర స్వల్పంగా తగ్గి తులం (10 గ్రాములు) రూ.93,190 వద్ద ఉంది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర తులం రూ.1,01,670 వద్ద ట్రేడవుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ పట్నం, పొద్దుటూరు, రాజమండ్రి, వరంగల్ లో కూడా కొనసాగుతున్నాయి.

**దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధరలు**

దేశంలో బంగారం ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాలపై ప్రభావితం అవుతాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,820కు చేరుకుంది.10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 93,340 గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 93,190లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,670లకు చేరుకుంది. ఇవే ధరలు దేశంలో ప్రధాన నగరాలైన చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, కేరళలలో కూడా కొనసాగుతున్నాయి.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

భారతదేశంలో వెండి ధర అంతర్జాతీయ ధరలపై ఆధారపడి ఉంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి కరెన్సీ కదలికపై కూడా వెండి ఆధారపడి ఉంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి పడిపోతే, అంతర్జాతీయ ధరలు స్థిరంగా ఉంటే వెండి మరింత ఖరీదైనదిగా మారుతుంది. అయితే బంగారం బాటలోనే వెండి నడుస్తూ నేడు స్వల్పంగా తగ్గింది. ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయల మేర తగ్గి రూ. 1,09,900లగా కొనసాగుతోంది. దేశ ప్రధాన నగరాలతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

# అదిరిపోయే జియో ఆఫర్.. కేవలం రూ.10తో ప్రతీ రోజు 2.5% డేటా అన్ లిమిటెడ్ కాలింగ్! పూర్తి వివరాలు..




రిలయన్స్ జియో తన 470 మిలియన్లకు పైగా వినియోగదారులకు రూ. 3,599 ధరతో 365 రోజుల వాలిడిటీతో కూడిన ప్రత్యేకమైన వార్షిక ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. రోజుకు 2.5% డేటా, అపరిమిత కాల్స్, 100 లు, 90 రోజుల జియోసినిమా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్, జియోటీవీ యాక్సెస్ లాంటి ప్రయోజనాలు ఈ ప్లాన్‌లో ఉన్నాయి. డేటా ఎక్కువగా వాడే వారికి ఇది అదిరిపోయే ఆఫర్ అని చెప్పొచ్చు. ప్రతీ రోజు 2.5 జీబీ డేటాతో పాటు అన్‌లిమిటెడ్ కాలింగ్, ఇంకా ఓటీటీ సబ్స్క్రిప్షన్ కూడా ఫ్రీ వస్తుంది. ఈ ఆఫర్ జియో అందిస్తోంది. జస్ట్ రోజుకు రూ.10 కంటే తక్కువ ఖర్చుతో ఈ బెనిఫిట్స్ పొందవచ్చు. బట్ వన్ కండిషన్.. ఏడాది సరిపడా రీఛార్జ్ ఒకేసారి చేయించుకోవాలి. ఆ ప్లాన్ వివరాలు మీకోసం.. 470 మిలియన్లకు పైగా వినియోగదారులతో భారతదేశపు అతిపెద్ద టెలికాం సర్వీస్ ప్రొవైడర్ అయిన రిలయన్స్ జియో, రూ. 3,599 ధరతో విలువైన 365 రోజుల రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. నెలవారీ రీఛార్జ్‌లతో విసిగిపోయిన వినియోగదారులకు ఈ ప్లాన్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. కేవలం ఒక రీఛార్జ్‌తో అపరిమిత కాలింగ్, రోజువారీ డేటా ప్రయోజనాలు, సబ్స్క్రిప్షన్ కూడా అందిస్తుంది. ముఖ్యంగా ఇటీవల మొబైల్ రీఛార్జ్ టారిఫ్‌లు పెరిగిన తర్వాత, లాంగ్-వాలిడిటీ ప్లాన్‌లు ప్రజాదరణ పొందడంతో జియో ఈ ఆఫర్ తీసుకొచ్చింది. జియో వార్షిక ప్లాన్ బహుళ డిజిటల్ ప్రయోజనాలను కలిపి తరచుగా రీఛార్జ్ చేయవలసిన అవసరాన్ని తొలగిస్తుంది.

3,599 జియో ప్లాన్‌తో బెనిఫిట్స్..

3599 జియో ప్రీపెయిడ్ ప్లాన్ పూర్తి 365 రోజుల చెల్లుబాటు

అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత వాయిస్ కాలింగ్

రోజుకు 100 లు

రోజుకు 2.5% హై-స్పీడ్ డేటా (మొత్తం: సంవత్సరానికి 912.5%)

అర్హత ఉన్న వినియోగదారులకు అపరిమిత 5% డేటా

రోజువారీ డేటా వినియోగాన్ని పోస్ట్ చేయండి: వేగం 64కి తగ్గుతుంది.

ఈ వార్షిక ప్లాన్‌తో జియో ప్రత్యేకమైన యాడ్-ఆన్‌లను కూడా అందిస్తోంది

ఈ ప్లాన్ జియో సినిమా ప్రీమియం (గతంలో హాట్‌స్టార్) కు 90 రోజుల సబ్‌స్క్రిప్షన్‌తో వస్తుంది.

లైవ్ టీవీ, వినోదం కోసం జియో టీవీకి యాక్సెస్

50% ఉచిత నిల్వ

మీరు నెలవారీ రీఛార్జ్ ఒత్తిడిని తగ్గించుకుంటూ తగినంత డేటా, ప్రోత్సాహకాలను పొందాలనుకుంటే, ఈ రూ. 3,599 వార్షిక ప్లాన్ బెస్ట్. ఇది ఏడాది పొడవునా స్ట్రీమింగ్, పని, వినోదం కోసం మొబైల్ డేటాపై ఆధారపడే వినియోగదారులకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. పెరుగుతున్న మొబైల్ టారిఫ్‌లు, బండిల్ చేసిన సేవలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో జియో రూ. 3,599 వార్షిక ప్లాన్ బెస్ట్ అని చెప్పొచ్చు.

# ఎఫ్‌డీ రేట్లు తగ్గాయ్



**సంప్రదాయ డిపాజిటర్లకు నిపుణుల సూచనలేంటి?**

ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రతీ ద్రవ్యసమీక్షలోనూ వడ్డీరేట్లను తగ్గిస్తూనే ఉన్నది. గత మూడు ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపో రేటును 100 బేసిస్ పాయింట్లు (1 శాతం) తగ్గించింది. ఇటీవలి ద్రవ్యసమీక్షలోనైతే ఒకేసారి 50 బేసిస్ పాయింట్లు (అర శాతం) కోత పెట్టింది. దీంతో బ్యాంకులూ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించేస్తున్నాయి. పైగా తాజా ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని 1 శాతం తగ్గిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలోకి అదనంగా రూ.2.5 లక్షల కోట్ల నిధులు వచ్చేలా చేస్తున్నది. ఫలితంగా ఇప్పుడు బ్యాంకులకు నగదు కొరతనే లేకుండా పోతున్నది. దాంతో ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)కు అధిక వడ్డీరేట్లు ఇవ్వాల్సిన పరిస్థితి బ్యాంకులకు లేదనే చెప్పొచ్చు. అటుఇటుగా అన్ని బ్యాంకులూ తమ ఎఫ్‌డీలపై వడ్డీరేట్లను సవరిస్తూపోతున్నాయిప్పుడు. ఇప్పటికే ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు 30-70 బేసిస్ పాయింట్లు తగ్గాయని ఎస్బీఐ రిసెర్చ్ నివేదిక చెప్తున్నది.

**ఇదీ సంగతి..**

ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇన్వెస్టర్లు తమ రాబడులు వేగంగా తగ్గిపోతున్నాయన్నది గుర్తుంచుకోవాలి. రెపో రేటు 5.50 శాతానికి దిగింది. గత ఏడాది వరకు ఇది 6.50 శాతంగా ఉండేది. నిజానికి ద్రవ్యోల్బణం ఇప్పుడు ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయికి దిగువనే ఉన్నది. ఈ క్రమంలో జీడీపీ బలోపేతంపైనే ఆర్బీఐ దృష్టి పెడుతుందన్నది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లోనూ రెపో రేటు మరింతగా తగ్గే వీలు లేకపోలేదు. ఇదే జరిగితే ఎఫ్‌డీలపై పెట్టుబడులు నిరర్థకమే. ముఖ్యంగా సంప్రదాయ ఇన్వెస్టర్లు, సురక్షిత పెట్టుబడులను ఆశించే సీనియర్ సిటిజన్లకు ఇది ఇబ్బందికరమే. సేవింగ్స్ అకౌంట్లపైనా వడ్డీరేట్లు 2.7 శాతానికి దిగజారిపోయాయి. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీలపైనా ఇంచుమించుగా ఇదే స్థాయిలో వడ్డీరేట్లు స్థిరపడే అవకాశాలున్నాయి. మరి నిపుణులు ఏం చెప్తున్నారు.

**ఇప్పుడే త్వరపడాలి**

కొన్ని చిన్న ఫైనాన్స్ బ్యాంకులు ఇప్పటికీ ఎఫ్‌డీలపై 8 శాతం, అంతకన్నా ఎక్కువ వడ్డీరేటును ఆఫర్ చేస్తున్నాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు దిగేవారు ఈ బ్యాంకుల్లో తమ నగదును డిపాజిట్ చేసుకోవచ్చు. అయితే డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) రూ.5 లక్షల కవరేజీకి అనుగుణంగా మీ ఎఫ్‌డీలు ఉండేలా చూసుకోవాలి. అధిక వడ్డీరేట్లకు ఆశపడి ఎక్కువ మొత్తంలో డిపాజిట్లు చేస్తే సదరు బ్యాంకులు ఒకవేళ బోర్డు తిప్పేస్తే రిస్కులో పడుతారు. కనుక అన్నిరకాలుగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవడం వివేకం. సీనియ ర్ సిటిజన్ల పేరిట ఎఫ్‌డీలు చేసినా అధిక వడ్డీరేట్లను పొందవచ్చు. ఆయా బ్యాంకు లిస్తున్న స్పెషల్ ఎఫ్‌డీలనూ పరిశీలించండి.

**చిన్న చిన్న ఎఫ్‌డీలుగా**

డిపాజిటర్లు తమ దగ్గర పెద్ద ఎత్తున నగదు నిల్వలుంటే వాటిని చిన్న చిన్న ఎఫ్‌డీలుగా మదుపు చేయడం తెలివైన పని. సింగిల్ డిపాజిట్ల కంటే మల్టీపుల్ డిపాజిట్లు ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఒకే టెన్యూర్‌పై కాకుండా రకరకాల టెన్యూర్స్‌లో వీటిని డిపాజిట్ చేయడం వల్ల మన అవసరాలకు అనుగుణంగా తిరిగి పొందవచ్చు. లేకపోతే ముందస్తు విత్‌డ్రాలతో జరిమానాలు పడి వడ్డీ లాభాలను కోల్పోవాల్సి వస్తుంది.

**లాంగ్ టర్మ్**

చిన్న మొత్తాలను దీర్ఘకాలిక వ్యవధులకు ఫిక్స్‌డ్ చేసుకుంటే లాభదాయకం. 2-3 ఏండ్ల టెన్యూర్‌కు బదులుగా, అంతకంటే ఎక్కువ టెన్యూర్‌ను ఎంచుకొంటే వడ్డీరేట్ల హెచ్చుతగ్గుల నుంచి లబ్ధి పొందవచ్చు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559